# తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గద్దం నారరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శనివారం

9 నవంబర్2024

సంపుటి : 02

సంచిక : 144

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టులో విచారణ

- విచారణ 11కు వాయిదా వేసిన కోర్టు

**తరంగాలు హైదరాబాద్,**

తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించిన కేసులో హైకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. అనంతరం కేసు విచారణను 11వ తేదీకి వాయిదా వేవారు. అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీల్‌పై సీజే ధర్మాసనం విచారణ చేపట్టింది. భారాస తరపున సీనియర్

-మిగతా 3 లో



## అసెంబ్లీకి వెళ్లని వారు రాజీనామా చేయండి

- జగన్ వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించిన షర్మిల
- ప్రజలు ఎన్నుకున్నది అసెంబ్లీకి వెళ్లడానికే అని స్పష్టీకరణ

**తరంగాలు మచిలీపట్నం,**

అసెంబ్లీకి వెళ్లనివారు ఎవరైనా రాజీనామా చేయాల్సిందేనని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. జగన్ అయినా, వైకాపా ఎమ్మెల్యేలైనా రాజీనామా చేయాల్సిందేనని తేల్చి చెప్పారు. ఎమ్మెల్యేలుగా గెలిచాక అసెంబ్లీకి వెళ్లమంటే కుదరదని అన్నారు. ప్రజలు ఎన్నుకున్నది అసెంబ్లీకి వెళ్లాలని కానీ, ఇంట్‌ఓ కూర్చోవడానికి కాదన్నారు. ఈ నెల 11 నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ సమావేశాలకు హాజరుకావడం లేదని వైకాపా

-మిగతా 3 లో



## ఇక యాదాద్రి కాదు... యాదగిరి గుట్టనే

పేరు మారుస్తున్నట్లు సీఎం రేవంత్ వెల్లడి

- టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట బోర్డు
- అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ
- స్వామిని దర్శించుకున్న సీఎం రేవంత్ రెడ్డి

**తరంగాలు యాదగిరిగుట్ట,**

ఇకపై అన్ని రికార్డుల్లో యాదాద్రి బదులు యాదగిరిగుట్టగా వ్యవహారం లోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలోనే యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు

-మిగతా 3 లో





## తెలంగాణలో బీసీ కులగణన

- నేటి నుంచి ఇంటింటి సర్వే

**హైదరాబాద్,**

తెలంగాణ అసెంబ్లీలో బీసీ కులగణన 9వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. నేటినుంచి ఇంటింటి సర్వే ద్వారా వివరాలు సేకరిస్తారు. దీనిపై మాట్లాడిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం.. కుల గణన చేస్తున్నామని చెప్పారు. ప్రతి ఇంటిని, కులాన్ని సర్వే చేసి.. ప్రజల ఆర్థిక స్థితి గతులు తెలుసుకుంటామని అన్నారు. సర్వేలో అన్ని వివరాలు పొందు పరుస్తామని.. సర్వ రోగ నివారిణిలా సర్వే ఉంటుందని పేర్కొన్నారు.



## ములాకత్ రాజకీయాలతో రేవంత్ బిజి

- కేటీఆర్‌తో రేవంత్ కాంప్రమైజ్ : బండి సంజయ్

**హైదరాబాద్,**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్, రేవంత్ కాంప్రమైజ్ అయ్యారని.. అందుకే మొన్నటి జన్వాడా కేసును గాలికి వదిలేశారంటూ విమర్శలు గుప్పించారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో బండి సంజయ్ మాట్లాడుతూ.. రేవంత్‌తో కేటీఆర్ ములాకత్ రాజకీయాలు నడిపిస్తున్నారని.. తెలంగాణలో యాక్టివ్ సీఎం కేటీఆర్ అంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్,

-మిగతా 3 లో



## జస్టిస్ చంద్రచూడ్‌కు ఘనంగా వీడ్కోలు

10న పదవీ విరమణ చేయనున్న చీఫ్ జస్టిస్

**తరంగాలు న్యూఢిల్లీ,**

భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నవంబర్ 10న పదవీ విరమణ చేయనున్నారు.

-మిగతా 2 లో



## బీజేపీ తీరుతో దేశం సర్వనాశనం

రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు

**సిమ్లా,**

కేంద్రంలోని బీజేపీ సర్కారు తీరుపై లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ తీరువల్ల దేశం సర్వనాశనం అయ్యిందన్నారు. మణిపూర్ గురించి చెప్పాలంటే మణిపూర్‌ను వాళ్లు (బీజేపీ) పూర్తిగా తగులబెట్టారని విమర్శించారు. ఇప్పటికీ మణిపూర్

-మిగతా 3 లో

## గోల్మాల్‌క గొల్లుమంది.. దిలుసుఖ్‌నగర్ ఢీలా పడ్డది



- మోకాలికి దెబ్బ తగిలితే.. బోడి గుండకు కుట్లు వేసినట్లు గుంపు మేస్త్రీ పాలన
- మూసీ దాహానికి అత్తాపూర్ ఆగం..ఆగం
- ఎక్స్ వేదికగా రేవంత్‌పై కేటీఆర్ ధ్వజం

**తరంగాలు హైదరాబాద్:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ యాత్రపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మోకాలికి దెబ్బ తగిలితే బోడి గుండుకు కుట్లు వేసినట్టు గుంపు మేస్త్రీ పాలన తీరు ఉందని విమర్శించారు. హైదరాబాద్‌లో మూసీ బాధితులు ఉంటే.. నల్లగొండలో మూసీ పరివాహక ప్రాంత రైతులను కలవడంలో రేవంత్ రెడ్డి ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కూల్చిన ఇండ్లెక్కడ, కాలిన కడుపులెక్కడ, నువ్ తిరుగుతున్న ప్రాంతం ఎక్కడ

-మిగతా 3 లో

## కేటీఆర్ కు మతి భ్రమించింది

అందుకే ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నాడు

మరోమారు మండిపడ్డ మంత్రి పొంగులేటి



**ఖమ్మం,**

పచ్చకామెర్లు వచ్చినోడికి లోకమంతా పచ్చగా కనిపించినట్లు.. కేటీఆర్ మతి భ్రమించి మాట్లాడుతున్నాడని.. బాధ్యతాయుతమైన హోదాలో ఉన్న తమకు అతడి ప్రతి మాటకు స్పందించాల్సిన అవసరం లేదని

-మిగతా 3 లో

# రేఖపల్లి అడవుల్లో ఎన్‌కౌంటర్

- ముగ్గురు మావోయిస్టుల మృతి
- ఛత్తీస్‌గఢ్ బీజాపూర్ సరిహద్దు జిల్లాలో ఘటన



చర్లతరంగాలు
సరిహద్దు చత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా రేఖపల్లి-కోమటపల్లి అటవీ ప్రాంతంలో శుక్రవారం జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. ఉసూర్-బాసగూడ-పామెడ్-తా(్రెమ్ సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల సంచరిస్తున్నారన్న నిఘా అధికారుల సమాచారంతో డీఆర్‌జీ, ఎస్టీఎఫ్, కోబ్రా, సీఆర్పీఎఫ్ జాయింట్ పోలీస్ పార్టీ అటవీప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. ఆ క్రమంలో రేఖపల్లి-కోమత్‌పల్లి అటవీ ప్రాంతంలో శుక్రవారం ఉదయం నుంచి పోలీసులకు, మావోయిస్టులకు మధ్య చీకటి పడే వరకూ ఎన్‌కౌంటర్ జరిగింది. అనంతరం సంఘటనా స్థలాన్ని పరిశీలించగా యూనిఫారం ధరించిన ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలు లభించాయి. అలాగే, ఒక ఎస్‌ఎల్‌ఆర్ రైఫిల్, నాలుగు దేశవాళీ తుపాకులు, పెద్ద ఎత్తున ఇతర ఆయుధాలు, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టులను గుర్తించేందుకు చర్యలు వేగవంతం చేసినట్టు బీజాపూర్ జిల్లా ఎస్పీ జితేంద్ర యాదవ్ తెలిపారు.

# మండిపోతున్న వంటనూనెలు

-రోజురోజుకూ పెరుగుదల
-దిగుమతి సుంకాన్ని పెంచిన కేంద్రం



హైదరాబాద్,తరంగాలు
వంటనూనెల ధరలు మంటలు మండి పోతున్నాయి. రోజు రోజుకు ధరలు పెరుగుతూ వినియోగదారులకు దడ పుట్టిస్తున్నాయి. పండుగలు, శుభకార్యాల వేళ వంట నూనెల ధరలకు రెక్కలు రావడంతో సామాన్యులు విలవిలలాడుతున్నారు. గత నెల క్రితం లీటరు పామాయిల్ రూ.90లు నుంచి రూ.95లకు, సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ. 110-115 లకు ఉండగా ప్రసుత్తం పామాయిల్ రిటైల్ మార్కెట్‌లో లీటర్ రూ. 135లకు, సన్‌ప్లవర్ రూ.145 లకు చేరింది. అంతేకాకుండా మన దేశీయ అవసరాలకు పామాయిల్, సన్‌ప్లవర్ నూనెలను ఎక్కువ మొత్తంలో దిగుమతి చేసుకుంటున్న సంగతి విదితమే. ఈ క్రమంలో దేశీయంగా పామాయిల్ ధరలు, సాగు పెంచేందుకు గాను ఇటీవల కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకాన్ని ఒకేసారి 20 శాతం పెంచింది. దీంతో ఒక్క సారిగా వంట నూనెల ధరలు భగ్గుమన్నాయి. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో వేరుశనగ నూనె లీటర్ ధర రూ. 150 నుంచి రూ. 160 ల వరకు, రైస్ బ్రాన్ ఆయిల్ లీటర్ రూ.150ల నుంచి రూ.160ల వరకు, మస్టర్డ్ ఆయిల్ (ఆవనూనె) రూ.200 ల నుంచి రూ. 210 ల వరకు, పూజలకు ఉపయోగించే దీపారాదన నువ్వుల నూనె సైతం లీటర్ రూ.150ల వరకు పెరిగాయి. అంతే కాకుండా 15 లీటర్ల సన్‌ప్లవర్ ఆయిల్ టిన్ ధర గత నెలలో రూ. 1,750 లు కాగా ప్రస్తుతం రూ. 2,250 లకు చేరింది. ప్రాంతాలను బట్టి రిటైల్ మార్కెట్‌లో లీటర్‌కు మరో రూ.5 లు అధనంగా భారం పడుతుండటంతో వినియోగదారులు బెంబేలెత్తుతున్నారు. ప్రస్తుతం పండుగలు, పెళ్లిళ్ల సీజన్ కావడంతో నూనెలపై ఖర్చు మరింత పెరిగే అవకాశం ఉండటంతో ప్రజలు భయపడుతున్నారు. డిమాండ్‌కు అనుగుణంగా మన దేశీయ అవసరాలకు ఇతర దేశాల నుంచి భారీగా దిగుమతి చేసుకోవడంతో ధరల పెరుగుదల నమోదవుతుందని వ్యాపారులు పేర్కొంటున్నారు. మన దేశంలో వంట నూనె గింజల ఉత్పతి కేవలం 5 శాతమేనని, విదేశాలనుంచి దిగుమతి మిగితా 95 శాతం దిగుమతి ఉండటంతో పాటు దిగుమతి సుంకాలు, లోకల్ రవాణా చార్జీలు, జీఎస్టీ, వ్యాపారుల కమీషన్, రిటైలర్ లాభాల మార్జిన్‌లు అధనంగా ఉండటంతో ధరలు పెరుగుదలకు కారణాలని వ్యాపారులు పేర్కొంటున్నారు.

# కేసీఆర్ లేకపోతే తెలంగాణ వచ్చేదా?


- సీఎంకు మాజీ మంత్రి హరీశ్‌రావు సూటి ప్రశ్న



హైదరాబాద్తరంగాలు
కేసీఆర్ లేకపోతే తెలంగాణ వచ్చేదా? రేవంత్ ముఖ్యమంత్రి అయ్యేవారా? అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత తన్నీరు హరీశ్‌రావు ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ట్వీట్ చేశారు. రాష్ట్రంలో కేసీఆర్ ఆనవాళ్లే లేకుండా చెరిపేస్తానంటూ వ్యాఖ్యానించిన రేవంత్, ఇప్పుడు అదే కేసీఆర్ నిర్మించిన యాదాద్రి దేవాలయంలో పూజలు నిర్వహించారని ఎద్దేవా చేశారు. అక్కడ పుట్టిన రోజు వేడుకలు జరుపుకున్నారని తెలిపారు. మూసీకి మంచినీళ్లను కాళేశ్వరం నుంచే తరలిస్తామంటూ సీఎం ప్రకటించారని గుర్తు చేశారు. రేవంత్ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా తెలంగాణకు స్వాతంత్ర్యం తెచ్చిన కేసీఆర్‌ను ప్రజలు ఎన్నటికీ మరిచిపోరని తెలిపారు. భూగ్రహం ఉన్నంతకాలం తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ నిలిచే ఉంటారని వివరించారు. ఇప్పటికైనా కేసీఆర్‌ను, బీఆర్ఎస్‌ను విమర్శించటం మానుకుని,

# మైనారిటీ హెూదాను కాదనలేం

-అలీగఢ్ ముస్లిం వర్సిటీపై సుప్రీం కీలక తీర్పు
-గ్యులర్ బెంచ్ నిర్ణయం తీసుకుంటుందని వెల్లడి



తరంగాలు న్యూఢిల్లీ:
ోర్టు ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం మెజారిటీ తీర్పును శుక్రవారం వెలువరించింది. చట్టం ద్వారా ఒక విద్యా సంస్థను ఏర్పాటు చేసినట్లైతే దాన్ని ఏర్పాటు చేశామని మైనారిటీ కమ్యూనిటీ చెప్పుకోలేదంటూ 1967నాటి బెంచ్ పేర్కొంది. అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీకి మైనారిటీ హెూదాను ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృతంలోని బెంచ్ శుక్రవారం తీర్పును వెలువరించింది. మైనారిటీ కమ్యూనిటీ ఏర్పాటు చేసిన సంస్థ నిజానికి మైనారిటీ విద్యా సంస్థేనని చంద్రచూడ్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. పాలనా వ్యవహారాలు మైనారిటీ కమ్యూనిటీ వద్ద లేవనే కారణంతో ఆ సంస్థ మైనారిటీ స్వభావాన్ని కోల్పోదని మెజారిటీ తీర్పు పేర్కొంది. కాగా, ఏఎంయూకు మైనారిటీ హెూదా ఇచ్చే అంశాన్ని పరిశీలించేందుకు ఈ కేసును తిరిగి రెగ్యులర్ బెంచ్‌కు పంపించింది. 1967నాటి అజీజ్ బాషా వర్సెస్ కేంద్ర ప్రభుత్వం కేసులో ఏఎంయు కేంద్ర యూనివర్సిటీ అని దాన్ని మైనారిటీ విద్యాసంస్థగా పరిగణించలేమని ఆనాటి ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం పేర్కొంది. నిజానికి ఆ వర్సిటీని ముస్లిం మైనారిటీలు స్థాపించలేదని, లేదా కనీసం పాలనా వ్యవహారాలు చూడడం లేదని బెంచ్ పేర్కొంది. అందువల్ల రాజ్యాంగంలోని 30(1)వ అధికరణ కింద దానికి రక్షణ కల్పించాలని కోరలేరని పేర్కొంది. కాగా, 'ఒక శాసనం ద్వారా చట్టపరమైన పాత్రను పొందినట్లైతే మైనారిటీ కమ్యూనిటీనే విద్యా సంస్థను స్థాపించనక్కరలేదని అజీజ్ భాషా వ్యక్తం చేసిన నిర్ధారణ తోసిపుచ్చబడిందని చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ పేర్కొన్నారు. ఆ వర్శిటీకి గల జాతీయ స్వభావం దృష్ట్యా దాన్ని మైనారిటీ విద్యా సంస్థగా పరిగణించలేమని విచారణ సందర్భంగా కేంద్రం కూడా వాదించింది. ఏఎంయును ప్రత్యేకించి ఒక మతానికి చెందిన లేదా ఒక మత ఆధిపత్యం కలిగిన సంస్థగా పరిగణించరాదని పేర్కొంది. కాగా మరోవైపు మైనారిటీ విద్యార్థులకు విద్య, సాధికారత కల్పించడం కోసం ముస్లింలు దీన్ని ఏర్పాటు చేశారని యూనివర్సిటీ వాదిస్తోంది. 1875లో అలీగఢ్ ముస్లిం యూనివర్శిటీ ఏర్పడింది. కాగా ఈ విద్యా సంస్థకు మైనారిటీ హెూదాను 1981లో ఏఎంయూ (సవరణ) చట్టం ద్వారా పునరుద్ధరించారు. అయితే 2006 జనవరిలో అలహాబాద్ హైకోర్టు 1981నాటి చట్ట నిబంధనను కొట్టివేసింది. దాంతో ఆ అంశాన్ని 2019లో ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించారు.

# జల్, జంగల్, జమీన్' దోపిడీకి బీజేపీ కుట్ర

-నోట్ల రద్దు' ఎనిమిదేండ్లైనా నగదు చలామణి
- కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ



తరంగాలురాంచీ
గిరిజనుల నుంచి జల్, జంగల్, జమీన్ (నీరు, అడవి, భూమి)ను దోచుకునేందుకు బీజేపీ కుట్ర పన్నుతోందని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. జార?ండ్ ఎన్నికలను ఇండియా బ్లాక్, బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల మధ్య సైద్ధాంతిక పోరుగా అభివర్ణించారు. శుక్రవారం సిమ్‌దేగా నియోజకవర్గంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి, అడవి, నీరు కాషాయపార్టీ, ఆర్ఎస్ఎస్, పెట్టుబడిదారులకు చెందినవని బీజేపీ భావిస్తోందన్నారు. అందుకే ప్రధాని మోడీ మిమ్మల్ని వనవాసీ అని పిలుస్తున్నారని అన్నారు. అభివృద్ధి పేరుతో గిరిజనుల భూములను లాక్కోవాలని బీజేపీ చూస్తోందని మండిపడ్డారు. రాజ్యాంగంపై నిరంతరం దాడి జరుగుతోందని, రాజ్యాంగాన్ని రక్షించేందుకు ఇండియా బ్లాక్ యత్నిస్తోందని అన్నారు. నోట్ల రద్దు చేసి ఎనిమిదేండ్లయినా ఇంకా నగదు చలామణి అవుతుందని వివరించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే కులగణన చేపడతామని, రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగిస్తామని అన్నారు. అయితే అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన తర్వాత జార?ండ్‌లో రాహుల్ పర్యటన ఇది రెండోసారి.

# ప్రపంచంలో ఏ శక్తీ ఆర్టికల్ 370ని పునరుద్ధరించలేదు

- 370- మహా ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ



ధులే: ప్రపంచంలో ఏ శక్తీ జమ్ముకాశ్మీర్‌కు ఆర్టికల్ 370ను పునరుద్ధరించలేదని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్పష్టం చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా శుక్రవారం తొలిసారిగా మోడీ రాష్ట్రంలో ప్రచారంలో పాల్గొన్నారు. ధులే జిల్లాలోని నాసిక్‌లో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ జమ్ముకాశ్మీర్‌ను భారత రాజ్యాంగం నుంచి దూరంగా తీసుకెళ్లాలని కాంగ్రెస్ నేతృత్వం లోని ఇండియా వేదిక కోరుకుంటుందని విమర్శించారు. ప్రపంచంలో ఏ శక్తీ జమ్ముకాశ్మీర్‌కు ఆర్టికల్ 370ను పునరుద్ధరించలేదని అన్నారు. అలాగే ప్రజల మధ్య కులాల చిచ్చు పెట్టాలని కాంగ్రెస్ యత్నిస్తోందని, ప్రజలు ఐక్యంగా ఉండాలని అన్నారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాల 'పాకిస్థాన్ ఎజెండా'ను ప్రోత్సహించవద్దని, వేర్పాటువాదుల భాష మాట్లాడవద్దని ప్రజలకు మోడీ విజ్ఞప్తి చేశారు. 'జమ్ముకాశ్మీర్‌లో అంబేద్కర్ రాజ్యాంగాన్ని మాత్రమే అనుసరిస్తారు. ఆర్టికల్ 370 పునరుద్ధరణ కోసం ఆ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం ఎలా జరిగిందో టీవీల ద్వారా అందరూ చూశారు. నిరసన తెలిపిన బిజెపి ఎమ్మెల్యేలను బయటకు విసిరివేశారు' అని మోడీ తెలిపారు. గతంలో కాంగ్రెస్ మత రాజకీయాలకు పాల్పడిందని, ఇప్పుడు కుల రాజకీయాలకు పాల్పడుతోందని మోడీ విమర్శించారు. కాంగ్రెస్, శివసేన (యూబీటీ), ఎన్‌సీపీ (ఎస్‌పీ)లతో కూడిన మహా వికాస్ అఘాడి (ఎంవిఎ) చక్రాలు, బ్రేకులు లేని వాహనం అని, డ్రైవింగ్ సీటులో కూర్చోవడానికి అక్కడ గొడవ జరుగుతోందని మోడీ విమర్శించారు. 'కాంగ్రెస్ ఇప్పుడు అఖిల భారత కాంగ్రెస్ కాదు. ఇప్పుడు ఆ పార్టీ పరాన్నజీవి' అని మోడీ విమర్శించారు. 'మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, బీహార్, జార?ండ్..తో సహా అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఇతర పార్టీల మద్దతుతో మాత్రమే ఎన్నికల్లో పోటీ చేసే స్థితిలో ఉంది' అని మోడీ తెలిపారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు రాజ్యాంగం, కోర్టులు, ప్రజల మనోభావాలను పట్టించుకోవని మోడీ విమర్శించారు. వచ్చే ఐదేళ్లలో మహారాష్ట్ర అభివృద్ధిని కొత్త శిఖరాలకు తీసుకెళ్తామని మోడీ చెప్పారు. మహారాష్ట్రలో ఈ నెల 20న అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మహాయుతి

# ఢిల్లీలో మరింత అధ్వానంగా గాలిలో నాణ్యత

-పలు చోట్ల ఏక్యూఐ లెవల్స్ 400లు నమోదు



న్యూఢిల్లీ, తరంగాలు
దేశ రాజధాని ఢిల్లీలో వరుసగా ఎనిమిదవ రోజూ గాలి నాణ్యత అధ్వానంగా మారింది. పలు చోట్ల ఏక్యూఐ లెవల్స్ 400గా నమోదైంది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం.. శుక్రవారం ఉదయం ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతంలో గాలి సూచీ 383గా నమోదైంది. బవానా ప్రాంతంలో గాలి సూచీ 440గా, ముండ్కాలో 428, న్యూ మోతీ బాగ్‌లో 427, రోహిణి ప్రాంతంలో 439, పంజాబీ బాగ్‌లో 406, ఆర్‌కే పురంలో 406గా నమోదైంది. వీటితోపాటు ఢిల్లీలోని అనేక ప్రాంతాల్లో ఏక్యూఐ లెవల్స్ 400 కంటే ఎక్కువగానే నమోదైంది. మరోవైపు కాలుష్యం కారణంగా ఢిల్లీ వాసులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. ఓ వైపు వాయు కాలుష్యంతో ఊపిరితీసుకోవడం ఇబ్బందికరంగా మారగా.. మరోవైపు నీటి కాలుష్యంతోనూ సతమతమవుతున్నారు. యమునా నదిలో కాలుష్య స్థాయి విపరీతంగా ఉన్నది. ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలో గురువారం ఉదయం 9 గంటలకు గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 367కు చేరింది. కొన్ని ప్రాంతాల్లో ఇది 400కు చేరింది. ఇటీవలే కాలుష్యం కారణంగా శ్వాసకోశ వ్యాధులతో దవాఖానలకు వచ్చే వారి సంఖ్య పెరుగుతున్నదని వైద్యులు తెలిపారు. దేశ రాజధాని నగరం ఢిల్లీ, దాని పరిసర ప్రాంతాల్లో గాలి నాణ్యత తీవ్రంగా పతనమవుతుండటంతో కేంద్రం కఠిన చర్యలు ప్రారంభించింది. సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడంతో పంట వ్యర్థాలు తగులబెట్టినవారికి విధించే జరిమానాను రెట్టింపు చేసింది. కొత్త నిబంధనల ప్రకారం, రెండు ఎకరాల కన్నా తక్కువ భూమి గల రైతులపై పర్యావరణ నష్టపరిహారం రూ.5 వేలు విధించవచ్చు. రెండెకరాల నుంచి ఐదు ఎకరాల లోపు భూమి కలవారికి రూ.10 వేలు, ఐదు ఎకరాల కన్నా ఎక్కువ భూమి కలవారికి రూ.30 వేల వరకు విధించవచ్చు. ఢిల్లీతోపాటు దేశంలోని ఇతర నగరాల్లోనూ గాలి నాణ్యత సూచీ మోడరేట్ కేటగిరీలో నమోదైంది. ముంబై లో ఏక్యూఐ లెవల్స్ 123గా, పూణెలో 114గా రికార్డయ్యాయి. రెండు నగరాల్లో శనివారం వరకు అవి 'మధ్యస్థంగా' ఉండే అవకాశం ఉన్నట్లు స్థానిక వాతావరణ కేంద్రం తెలిపింది. ఇక కోల్‌కతాలో ఏక్యూఐ 163గా కొనసాగుతోంది. అయితే, ట్రాఫిక్‌కు పేరు గాంచిన బెంగళూరు మహానగరంలో గాలి నాణ్యత సూచీ 'సంతృప్తికరమైన' కేటగిరీలో నమోదవడం విశేషం. నగరంలో శుక్రవారం ఉదయం ఏక్యూఐ 81గా ఉంది. లక్నోలో 159, పాట్నాలో 184, అహ్మదాబాద్‌లో 62గా ఏక్యూఐ లెవల్స్ నమోదయ్యాయి.

తరంగాలు జాతీయ దిన పత్రిక RNI. TELTEL/2022/83463

# ఇక యాదాద్రి కాదు.. యాదగిరి గుట్టనే

(మొదటి తరువాయి)

చేయనున్నట్లు వెల్లడించారు. తన పుట్టిన రోజును పురస్కరించుకుని యాదాద్రి జిల్లా పర్యటనలో భాగంగా యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అధికారులు మర్యాదలతో స్వాగతించారు. పూర్ణకుంభ స్వాగతంతో అర్చకులు స్వాగతించారు. అనంతరం స్వామి పూజలో పాల్గొన్నారు. అనంతరం స్వామి తీర్థప్రసాదాలు అందించి, వేదాశీర్వచనం చేశారు. తరవాత ఆలయ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షలో సీఎం పలు అంశాలపై నిర్ణయం తీసుకున్నారు. టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలు, విధివిధానాలు రూపొందించాలని ఆదేశించారు. యాదగిరిగుట్ట బోర్డుకు తితిదే స్థాయిలో ప్రాధాన్యత ఉండేలా అధ్యయనం చేసి టెంపుల్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. గోశాలలో గోసంరక్షణకు ప్రత్యేక పాలసీ తీసుకురావాలని అధికారులకు సూచించారు. గోసంరక్షణకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించుకోవాలని సూచించారు. కొండపై నిద్ర చేసి మొక్కులు తీర్చుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. విమాన గోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలన్నారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణ పనులను పూర్తి చేయాలని చెప్పారు. అందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాల్సిందేనని అధికారులకు తేల్చి చెప్పారు. మరో వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రతిపాదనలతో రావాలని ఆదేశించారు. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి నివేదిక అందించాలన్నారు. మొత్తంగా యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అనంతరం మీడియాతో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అధికారులకు స్పష్టం చేశారు. బ్రహ్మోత్సవాల నాటికి బంగారు తాపడం పనులు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆలయ అభివృద్ధికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న భూసేకరణను పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఇందుకు అవసరమైన నిధులను వెంటనే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు పూర్తి చేయాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. మరో వారం రోజుల్లో పూర్తి వివరాలు, ప్రపోజల్స్‌తో రావాలని అదేశించారు. ఆలయానికి సంబంధించి అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి రిపోర్ట్ అందించాలని అన్నారు. ఇకనుంచి యాదాద్రి బదులుగా అన్ని రికార్డుల్లో యాదగిరిగుట్టగా వ్యవహారికంలోకి తీసుకురావాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. అంతకుముందు యాదాద్రి పుణ్యక్షేత్రాన్ని రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సందర్శించారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆలయ ఈవో భాస్కరరావు మంత్రులకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. తన పుట్టినరోజు సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి నేడు యాదాద్రికి రానున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు స్వాగతం పలికేందుకు ముందస్తుగా మంత్రులు అక్కడికి చేరుకున్నారు. సీఎం పర్యటన ఏర్పాట్లను వారు పరిశీలించారు.

# అసెంబ్లీకి వెళ్లని వారు రాజీనామా చేయండి

(మొదటి తరువాయి)

అధినేత జగన్ ప్రకటించడంపై షర్మిల తీవ్రంగా స్పందించారు. మచిలీపట్నంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేకపోతే పదవుల్లో ఉండటం ఎందుకని ప్రశ్నించారు. తమ పార్టీకి ప్రతిపక్ష హోదా ఇవ్వకుంటే అసెంబ్లీకి వెళ్లి ఏం మాట్లాడగలం అని జగన్ మాట్లాడిన విషయం తెలిసిందే. అసెంబ్లీకి వెళ్లకపోయినా.. రాష్ట్ర ప్రభుత్వాన్ని మీడియా సమావేశాల ద్వారా ప్రశ్నిస్తూనే ఉంటామని చెప్పారు. ఈ విషయంలో జగన్ తీరును షర్మిల తీవ్రంగా పరిగణించారు. అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకూడదని వైఎస్ఆర్‌సీప చీఫ్ జగన్ తీసుకున్న నిర్ణయంపై షర్మిల విమర్శలు గుప్పించారు. అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేని వారు రాజీనామా చేయాలన్నారు. జగన్ అయినా ఎమ్మెల్యేలు అయినా అసెంబ్లీకి వెళ్లకపోతే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో ప్రతిపక్ష హోదా ఇవ్వడం లేదని ఆ హోదా లేకపోవడం వల్ల మాట్లాడేందుకు మైక్ ఇవ్వరని వైసీపీ చీఫ్ జగన్ అంటున్నారు. అందు వల్ల అసెంబ్లీకి వెళ్లినా ప్రయోజనం ఉండదని అందుకే తాము వెళ్లబోవడం లేదన్నారు. మీడియానే మాకు స్పీకర్ అని.. మీడియా ముదే తాము తమ వాదన వినిపిస్తామని జగన్ స్పష్టం



చేశారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నంత సేపు తాము తమ వాదన మీడియా ముందు వినిపిస్తామని ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీకి 11 మంది ఎమ్మెల్యేలు మాత్రమే ఉన్నారు. ఈ కారణంగా ఆయనను ప్రధాన ప్రతిపక్ష నేతగా అర్హత సాధించలేదు. సంప్రదాయంగా పది శాతం అసెంబ్లీ సీట్లను గెల్చుకున్న వారికి ప్రధాన ప్రతిపక్ష నేత హోదా ఇస్తారు. రెండు కన్నా ఎక్కువ పార్టీలు అలా గెల్చుకుని ఉంటే ఎక్కువ సీట్లు గెల్చుకున్న వారికి ఇస్తారు. వైసీపీకి పది శాతం అసెంబ్లీ సీట్లు రాకపోవడంతో ప్రధాన ప్రతిపక్ష నేత హోదా సాంకేతికరంగా రాలేదు. అయితే స్పీకర్ విచక్షణాధికారం ప్రకారం ఇవ్వొచ్చు. కానీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ విషయంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ఈ లోపు వైఎస్ జగన్ తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వడం లేదని హైకోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేశారు. దానిపై విచారణ వాయిదా పడింది. మాములుగా అయితే ఆయన వైసీపీ పక్ష నేత జగనేనని ఆయన ప్రతిపక్ష పార్టీనే కాబట్టి ప్రతిపక్ష నేతేనని కాదని ఎవరూ అనడం లేదని అంటున్నారు. అసెంబ్లీలో ఎన్డీఏ కూటమితో పాటు ఒక్క వైసీపీ మాత్రమే ఉంది. అందుకే మాట్లాడేందుకు సమయం వస్తుందని జగన్ అసెంబ్లీకి రావాలని స్పీకర్ అయ్యన్న పాత్రుడు కూడా ఆహ్వానిస్తున్నారు. కానీ గత అసెంబ్లీలో జరిగిన పరిణామాలను బట్టి అసెంబ్లీకి హాజరైతే తమనూ అవమానిస్తారని వైసీపీ ఎమ్మెల్యేలు భావిస్తున్నారు. జగన్ హాజరు కాకపోతే ఎమ్మెల్యేలను అయినా పంపితే ప్రజాస్వామ్యాన్ని గౌరవించినట్లు ఉంటుందని కొంత మంది వాదిస్తున్నారు. కానీ జగన మాత్రం.. అసెంబ్లీకి హాజరయ్యేది లేదని చెబుతున్నారు. బహుశా.. ఐదేళ్ల పాటు వారు హాజరు కాకపోతే.. నిబంధనల ప్రకారం

# గోల్నాక గొల్లుమంది.. దిలుసుఖ్‌నగర్ ఢీలా పడ్డది

(మొదటి తరువాయి)

అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. నీ మూసీ దాహానికి అత్తాపూర్ ఆగమైందని, గోల్నాక గొల్లుమంటుందని, దిలుషక్ నగర్ ఢీలా పడిందన్నారు. నీ కుట్రలకు అంబర్ పేట్, అత్తాపూర్ అతలాకుతలం అవుతుంటే.. నీ పుట్టినరోజు వేడుకలు జరుగుతున్నది ఎక్కడని ప్రశ్నించారు. అయ్యా సంబరాల రాం బాబు.. నీ అన్యాయానికి ఆవేధనలు, ఆవేశాలు, ఆక్రందనలు వినిపిస్తున్నవి, కనిపిస్తున్నవి అక్కడ కాదు.. రా ఇటు వైపు రా ఇక్కడ చెయ్యి నీ పాదాల మీద యాత్ర అంటూ ఎక్స్ వేదికగా విమర్శించారు. తేలు మంత్రం రానోడు పాము కాటుకు మంత్రం ఏసినట్లు.. పాలన తెల్వని నీకు పగ్గాలు అప్పగిస్తే ప్రజల బతుకుల్ల మన్ను పోసినవ్ అంటూ మండిపడ్డారు. "మోకాలికి దెబ్బ తగిలితే బోడి గుండుకు కుట్లు వేసినట్టు ఉంది గుంపు మేస్త్రీ పాలన తీరు హైదరాబాద్ లో మూసి బాధితులు ఉంటే–నల్గొండలో మూసి పరివాహక ప్రాంత రైతులను కలవడంలో రేవంత్ రెడ్డి ఆంతర్యం ఏమిటి? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌కు కేటీఆర్ జన్మదినోత్సవ శుభాకాంక్షలు సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. తాను హైదరాబాద్‌లోనే ఉన్నానని, మీ ప్రభుత్వ ఏజెన్సీలు ఎప్పుడైనా రావచ్చంటూ ట్వీట్ చేశారు. విచారణకు వచ్చిన సిబ్బందికి చాయ్, ఉస్మానియా బిస్కెట్లు ఇస్తానని తెలిపారు. వారు కోరితే మీ బర్త్‌డే కేక్ కూడా కట్‌చేయిస్తానని చెప్పారు. కాగా, అరెస్టు భయంతో కేటీఆర్ మలేషియా వెళున్నారంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓ న్యూస్‌పేపర్ రాసుకొచ్చిందని బీఆర్ఎస్ నేత మన్నె క్రిషాంక్ చేసిన ట్వీట్‌ను ఆయన కేటీఆర్ ట్యాగ్ చేశారు. కేటీఆర్ ప్రతిష్ఠను మసకబార్చేందుకు ఇదంతా చేస్తున్నారని మాకు తెలుసని, జర్నలిజాన్ని జోక్‌గా మార్చవద్దంటూ క్రిషాంక్ అందులో పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో చాయ్ తాగుతూ ఈ వార్తను చదువుతూ ఉంటారని చెప్పారు.

# కేటీఆర్ కు మతి భ్రమించింది

(మొదటి తరువాయి)

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మంత్రి పొంగులేటి మరోసారి ఫైర్ అయ్యారు. శుక్రవారం ఆయన ఖమ్మం జిల్లాలో మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ లాగా తొండాట ఆడాలనే ఉద్దేశ్యం ఇందిరమ్మ ప్రభుత్వానికి లేదని అన్నారు. అమృత్ టెండర్లలో ఒక్క రూపాయి వర్క్ రాఘవ కన్స్టక్షన్స్‌కు లేవని.. ఉంటే నిరూపించాలని కేటీఆర్‌కు ఛాలెంజ్ చేశారు. తప్పుడు ఆరోపణలు చేస్తోన్న కేటీఆర్‌కి సిగ్గుండాలని ఘాటు విమర్శలు చేశారు. కేబినెట్ మంత్రికి ఎలాంటి పవర్స్ ఉంటాయో తెలియని కేటీఆర్ పదేళ్లు ఎలా పని చేసాడో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో తప్పు చేసిన ఎవరినైనా వదిలిపెట్టమని.. చిన్న దొరనైనా, పెద్దదొరనైనా వదిలిపెట్టమని హెచ్చరించారు. మేఘా కృష్ణా రెడ్డి కంపెనీ లేదా ఇంకొక కంపెనీకి బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఏ విధంగా రెడ్ కార్పెట్ వేశారో.. తెలంగాణ , దేశ వ్యాప్తంగా ప్రజలంతా గమనించారని.. ఆ వ్యాపారాలు చేసే సంస్థలు గమనించాయన్నారు. ఏ కంపెనీనైనా బ్లాక్ లిస్టులో పెట్టేందుకు అర్హులైతే ప్రభుత్వం తప్పకుండా బ్లాక్ లిస్టులో పెడుతుందని స్పష్టం చేశారు. ఆఫీస్ ఆఫ్ ప్రాఫిట్ అనే క్లాజ్ తెలుసు, చట్టం ఏంటో తెలుసు.. అంత అమాయకంగా ఇక్కడ ఎవ్వరు లేరని.. తనతో సహా చట్టం విషయంలో ఎవరికి చుట్టాలు ఉండరని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎప్పుడు పెట్టని విధంగా.. ఇందిరమ్మ రాజ్యంలో రైతులకు కోసం రూ.72 వేల కోట్ల బ్జడెట్ పెట్టామని గుర్తు చేశారు. గత పదేళ్లు రాచరిక పరిపాలన చేసిన పెద్దలు.. అది పీకుతాం, ఇది పీకుతాం ప్రభుత్వాన్ని కూలుస్తాం అంటు ప్రగల్భాలు పలుకుతున్నారని ఘాటు విమర్శలు చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో కక్ష్య పూరిత రాజకీయాలు చేయమని చెప్పారు.

# ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టులో విచారణ

(మొదటి తరువాయి)

న్యాయవాది మోహన్‌రావు వాదనలు వినిపించారు. సింగిల్ జడ్జి తీర్పుపై అప్పీల్ చేసే అర్హత అసెంబ్లీ కార్యదర్శికి లేదన్నారు. అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీల్‌కు విచారణ అర్హత లేదన్నారు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ సకాలంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ఈ మేరకు పలు కోర్టుల తీర్పులను మోహన్‌రావు చదివి వినిపించారు. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను 11వ తేదీకి వాయిదా వేసింది.

# తెలంగాణలో బీసీ కులగణన

(మొదటి తరువాయి)

దేశంలోని సంపద, రాజ్యాధికారం జనాభా దామాషా ప్రకారం దక్కాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. అందు కోసమే ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే కుల గణన చేస్తామని చెప్పాం. రాష్ట్రవ్యాప్తంగా కులగణనతో పాటు సోషల్, ఎకానమిక్, ఎడ్యుకేషన్, పొలిటికల్, ఎంఎలాయిమెంట్ అంశాలపై సర్వే చేస్తాం. రాష్ట్రంలో ఉన్న ప్రతి ఇంటిని, అన్ని కులాలు, ఆర్థిక స్థితిగతలపై సర్వే నిర్వహిస్తాం. ఈ సర్వే ద్వారా సంపదను అన్ని వర్గాలకు జనాభా దమాషా ప్రకారం ఎలా పంచాలన్న దానిపై ప్రణాళికలు తయారు చేస్తాం. సామాజిక ఆర్థిక రాజకీయ మార్పునకు పునాదిగా తెలంగాణ మారబోతుందని భట్టి తెలిపారు.

# ములాకత్ రాజకీయాలతో రేవంత్ బిజి

(మొదటి తరువాయి)

కాంగ్రెస్ ఒక్కటై బీజేపీని మీడియాలో లేకుండా చూస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీలో ఆ పార్టీ గురించి ఆలోచించే వారెవరూ లేరన్నారు. కాంగ్రెస్‌ను గద్దె దింపే దమ్ము బీఆర్ఎస్‌కు లేదని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉంటారో పోతారో అనే భయం కేటీఆర్‌కు ఉందన్నారు. ప్రజా సమస్యల మీద కేసీఆర్ స్పందించడం లేదని.. కేటీఆర్ బామ్మర్ది అరెస్ట్ అయితే అధికారులకు ఫోన్ చేస్తారా అంటూ మండిపడ్డారు. కేటీఆర్ బామ్మర్ది మీద కేసు అయితే ఎమ్మెల్యేలు అంతా వెళ్తారని.. కానీ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై కేసు నమోదు అయితే మాత్రం వారిని పరామర్శించరన్నారు. అభ్యర్థి లేడు కాబట్టే ఎమ్మెల్సీ ఎన్నికలకు బీఆర్ఎస్ దూరంగా ఉంటుందంటూ వ్యాఖ్యలు చేశారు. సర్పంచ్‌లు, ఆటో వాళ్ల పొట్ట కొట్టింది బీఆర్ఎస్సే అని.. మళ్ళీ వీరే వారి పట్ల సానుభూతి చెప్పేందుకు వెళ్తే వారు నమ్ముతారా అని నిలదీశారు. అందుకే కేటీఆర్‌ను అడ్డుకుంటున్నారన్నారు. ఆందోళనకారులు కూడా ఆలోచించాలన్నారు. బీఆర్ఎస్ వాళ్ళను ఉద్యమాలకు పిలిస్తే మీరే నష్టపోతారన్నారు. బీఆర్ఎస్‌లో హరీష్ రావు ఎంతో కొంత క్రిడిబులిటీ కలిగిన నాయకులని.. అయితే కేటీఆర్ అహంకారి అంటూ వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ తమాషాలు మానేయాలని హితవుపలికారు. ప్రధాని గురించి కూడా ఏకవచనంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అక్రమంగా సంపాదించిన డబ్బు వల్లే అహంకారం పెరిగిందని.. ఆయన కళ్ళు నెత్తికెక్కాయంటూ విరుచుకుపడ్డారు. బండి సంజయ్, రేవంత్ ఒక్కటేనని సోషల్ మీడియా ద్వారా కేటీఆర్ నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. " కేటీఆర్ గత చరిత్ర ఏంటి.. గతంలో నీవు మీ నాన్న చేసిన వ్యాపారం ఏంటి. ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయి. కేటీఆర్‌కు రాజ్‌భవన్ అంటే గౌరవం లేదు. కేటీఆర్ ఆయనకి ఆయనే మలేసియా పారిపోయాడు అని ప్రచారం చేసుకున్నాడు. నీవు మలేషియా పారిపోయావ్ అనేది ఎంత నిజమో... రాజ్‌భవన్ వేదికగా నీ మీద కుట్ర జరిగింది అనేది అంతే నిజం అయ్యి ఉండొచ్చు. బీజేపీలోకి హరీష్ రావు వస్తానంటే తీసుకోవడం ... నా ఒక్కడి నిర్ణయం కాదు. మాది ఏక్ నిరంజన్ పార్టీ కాదు ... పార్టీలో అంతా కలిసి నిర్ణయం తీసుకోవాలి" అంటూ బండి సంజయ్ పేర్కొన్నారు

# జస్టిస్ చంద్రచూడ్‌కు ఘనంగా వీడ్కోలు

(మొదటి తరువాయి)

ఈ క్రమంలో శుక్రవారం ఆయనకు చివరి పనిదినం కావడంతో సుప్రీం ధర్మాసనం ఘనంగా వీడ్కోలు పలికింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రేపటి నుంచి సర్వోన్నత న్యాయస్థానం నుంచి తీర్పులు ఇవ్వలేనన్న మాట వాస్తవమని.. అయినప్పటికీ తాను వృత్తిపరంగా పూర్తి సంతృప్తిగా ఉన్నానని చెప్పారు.మరోవైపు సుప్రీం కోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా నియమితులలైన సంగతి తెలిసిందే. నవంబర్ 11న జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణస్వీకారం చేయనున్నట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ ఇదివరకే వెల్లడించారు. 2025 మే 13 వరకు ఆయన సీజేఐగా కొనసాగనున్నారు.

# బీజేపీ తీరుతో దేశం సర్వనాశనం

(మొదటి తరువాయి)


పాలకులు బీజేపీని తగులబెడుతూనే ఉన్నారని మండిపడ్డారు. మణిపూర్‌లో రోజుల తరబడి హింస చెలరేగినా కేంద్రం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్నదని రాహుల్ గాంధీ మండిపడ్డారు. కనీసం దేశ ప్రధాన మంత్రి కూడా మణిపూర్‌ను సందర్శించలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. అన్ని రాష్ట్రాలు తిరుగుతున్న ప్రధాని మణిపూర్‌కు వెళ్లడం లేదంటే.. మణిపూర్ అంత దుస్థితిలో మరో రాష్ట్రం లేదని బీజేపీ ఒప్పుకున్నట్లేనని రాహుల్ అన్నారు. బీజేపీ వ్యవహారశైలివల్లే మణిపూర్ కొన్ని నెలలపాటు నిప్పుల కొలిమిలా రగిలిపోయిందని అన్నారు. జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిమ్‌దెగాలో ఏర్పాటు చేసిన సభలో రాహుల్‌గాంధీ ప్రసంగించారు. జారండ్‌లో ఈ నెల 13, 20 తేదీల్లో రెండు విడతల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నెల 23న ఓట్లను లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్:** మండల కేంద్రంలోని బీసీ బాయ్స్ హాస్టల్ పిల్లలతో కేక్ కట్ చేపించి పండ్ల పంపిణీ చేసినా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ తాటికాయల రాజేందర్ ఈ సందర్భంగా తాటికాయల రాజేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తుందని అన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక మహిళలందరూ బస్సులో ఉచితంగా ప్రయాణిస్తున్నారు, యువకులకు ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయి, పేద ప్రజలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు వస్తుందని అన్నారు.పేదలందరికి దరికీ కూడా ఇవాళ రేవంతన్న పెద్దకొడుకయ్యి 10 లక్షల గుండె ధైర్యం ఆరోగ్య శ్రీ పథకాన్ని తెచ్చాడు అని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలో ఐదు అమలయ్యాయి అని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజలకు ఇబ్బందులు పడకుండా అభివృద్ధి సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో తెలంగాణా రాష్టం అభివృద్ధికి నోచుకోలేదన్నారు గత బీఆర్ఎస్ పాలనలో ప్రజా ప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిసే పరిస్థితి లేదని విమర్శించారు కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వమని అన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న కులగణన సర్వే దేశానికి రోల్ మోడల్‌గా నిలుస్తుందని అన్నారు.ఈ సర్వే అణగారిన వర్గాల అభ్యున్నతికి ఎంతో దోహద పడుతుందని అన్నారు

# రావుల వారి వివాహ మహోత్సవ వేడుకకు హాజరైన చిలువేరు సమ్మి గౌడ్





**-అనంతరం పలు శుభకార్యాలకు హాజరైన సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్**

**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** కేసముద్రం స్టేషన్ కి చెందిన రావుల జయశ్రీ-విజయ్ పాల్ రెడ్డి దంపతుల కుమారుడు విశాల్ రెడ్డి వివాహం పెళ్లికూతురు రమ్యతో ప్రొద్దుటూరి జువెల్ గార్డెన్స్ 100 ఫీట్ రోడ్డు వడ్డేపల్లి హనుమకొండలో వివాహం జరగగా ఈ వివాహ మహోత్సవ వేడుకకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ కేసముద్రం మండల కాంగ్రెస్ నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. అదేవిధంగా అర్పణ పల్లి గ్రామానికి చెందిన అమరాజు లలిత-శ్రీనివాస్ దంపతుల కూతురు యమున వివాహం రంజిత్ కుమార్ తో వివాహం జరగగా ఈ వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా ఉప్పరపల్లి గ్రామానికి చెందిన నల్లగొండ అనసూర్య-వెంకన్న దంపతుల కుమారుడు ప్రభాకర్ వివాహం అనూషతో జరగగా వివాహ మహోత్సవానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు సమ్మి గౌడ్.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఎర్రంశెట్టి అశోక్,గాజుల రవి,కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్ మోడం రాజు కొండపల్లి రాకేష్ రెడ్డి,చీకటి ప్రశాంత్ గౌడ్,మాజీ ఎంపీటీసీ యాదమ్మ,బత్తుల నరేష్,జీజుల సందీప్, కొమ్మనబోయిన రంజిత్, గూడూరు శశి, గుండెబోయిన అశోక్, జెనిగల నవీన్, మెండె రాకేష్,ఎల బోయిన భరత్, కొమ్మనబోయిన యాకాంబరం తదితరులు పాల్గొన్నారు.

# మూసి పునర్జీవ సంకల్పయాత్రకు తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు, మహిళలు

**-కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో భారీగా తరలిన కాంగ్రెసు శ్రేణులు**




**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణ 23వ వార్డు నుండి శుక్రవారం రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మూసి పునర్జీవ సంకల్పయాత్రకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నేతృత్వంలో వలిగొండ మండలం సంగెం భీమలింగం వద్ద మూసీ నది పరిశీలనకు విచ్చేస్తున్న సందర్భంగా భువనగిరి పట్టణ 23వ వార్డు కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు అభిమానులు పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగింది. ఈసందర్భంగా కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గంలో మూసి నది వల్ల ఈప్రాంతంలో రైతులు గాని పశువులు గాని కులవృత్తులు చేసుకునే ప్రజలందరూ తీవ్రమైన అనేకమైన ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది. ఈనీళ్ల వల్ల ఎలాంటి పంటలు పండించిన సరైన గిట్టుబాటు ధర రాకపోవడం మరియు పశువులు గాని మేకలు గాని చేపలుకు మూసి నీళ్ల వల్ల అనేకమైన రకాల వ్యాధులతో తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవడం గత ఎన్నో సంవత్సరం నుండి ఇక్కడి ప్రాంత ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్టాపకంగా మూసీ నదిని పక్షాలన చేసి మూసీ నదిలో గోదావరి కృష్ణా నీళ్లను పారే విధంగా చేస్తానన్న మాట మేరకు ఈ ప్రాంతంలో ప్రజలు రైతులు సంబరాలు చేసుకోవడం జరుగుతుంది. శుక్రవారం రోజు ప్రత్యక్షంగా సంగెం భీమలింగం వద్దకు వచ్చి మూసీ నదిని పరిశీలించడానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రికి ఈప్రాంత రైతులు ప్రజలు కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున స్వాగతం తెలియజేస్తున్నామని అన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, మహేందర్, ప్రభాకర్, గోపే బాబు, మల్లేష్, సాయి, ప్రమోద్, నర్సింగరావు, రమేష్, సుధాకర్ బాబు, ఓంకార్, మహిళలు సుశీల, ప్రమీల, లక్ష్మమ్మ, ఎల్లమ్మ, రేణుక, పద్మ, నిర్మల, పుష్ప, యాదమ్మ, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఆశాలకు జాబ్ చార్ట్ ప్రకారమే... డ్యూటీలు వేయాలి...



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:** ఆశావర్కర్లకు హెల్త్ కమిషనర్ జారీ చేసిన జాబ్ చార్ట్ ప్రకారమే విధులు నిర్వహిస్తామని జాబ్ చార్ట్ లో లేని విధులు నిర్వహించలేమని మా పరిధిలో లేని ప్రైమరీ హెల్త్ సబ్ సెంటర్ డ్యూటీలు తమ పరిధి కాదని కోరుతూ కేసముద్రం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ కు శుక్రవారం ఆశా వర్కర్లు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఆశాల అధ్యక్షురాలు మల్లీశ్వరి మాట్లాడుతూ హెల్త్ డైరెక్టర్ అండ్ కమిషనర్ కార్యాలయం నుండి జారీచేసిన జాబ్ చార్ట్ మెమో అన్ని మెడికల్ ఆఫీసర్లు పాటించే విధంగా చర్యలు చేపట్టాలని హెల్త్ కమిషనర్ జాబ్ చార్ట్ ప్రకారమే ఆశ వర్కర్లు విధులు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఆదేశాలు ఉన్నప్పటికీ కానీ ఇప్పటికీ కొన్ని సబ్ సెంటర్లలో ఆశా వర్కర్లకు డ్యూటీలు చేయాలని ఏఎన్ఎం లు ఒత్తిడి తీసుకొస్తున్నారని అన్నారు. ఆశల పరిధి లో ఉన్న విధులు ప్రకారం గ్రామాల్లో తిరుగుతూ ప్రజల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని వారిని ఆరోగ్య సెంటర్లలో వైద్యం చేయించుకునేలా ప్రతిరోజు ప్రజల యొక్క ఆరోగ్య స్థితి గతులను సమాచారం తెలుసుకుని ఆరోగ్య సలహాలు సూచనలు చేస్తూ గ్రామాల్లో. ప్రతిరోజు సంచరిస్తూ చేసే విధులు తప్ప మా పరిధిలో లేని పనులను మా చేత ఒత్తిడితో చేయిస్తున్నారని తెలిపారు. అలాగే హెచ్ బి ఎన్ సి మరియు హెచ్ బి వై సి ట్రైనింగ్ ఇన్సెంటివ్స్ మరియు పల్స్ పోలియో ఇన్సెంటివ్ ఇప్పించాలని అలాగే ఏ ఎన్ సి టార్గెట్స్ కాప్స్ టార్గెట్ చేయించకూడదని అన్నారు. ఇకనైనా అధికారులు హెల్త్ కమిషనర్ జారీ చేసిన జాబ్ చార్ట్ ప్రకారమే ఆశ వర్కర్లకు విధులు నిర్వర్తించేలా డ్యూటీలు వేయాలని కేసముద్రం మండల ఆశా వర్కర్ల అధ్యక్షురాలు మల్లీశ్వరి, దేవేంద్ర, పుష్ప,సప్న, స్వర్ణ, రాణి, ఆశా వర్కర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ కు వినతిపత్రం అందజేయడం జరిగింది.

# ఆయిల్ పామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం





**-జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంగీత లక్ష్మి**



**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:** రైతులు ఆయిల్ పామ్ సాగుతో ఆర్థికంగా బలపడతారని,కొత్తగా ఆయిల్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహిస్తూ ప్రోత్సాహకాలను అందజేస్తుందని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంగీత లక్ష్మి అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామానికి చెందిన రైతు తక్కల్లపెళ్లి సత్యనారాయణ రావు ఆయిల్ పామ్ క్షేత్రంలో జిల్లా ఉద్యానవన శాఖ ఆద్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా రైతులతో కలిసి అధికారులు ఆయిల్ పామ్ తోటను పరిశీలించి రైతు అవలంబిస్తున్న విధానాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కొత్తగా ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహకాలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంగీత లక్ష్మి మాట్లాడుతూ దేశంలో అత్యధికంగా ఆయిల్ పామ్ సాగు చేసే రాష్ట్రాలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ముందు వరుసలో ఉన్నాయని అన్నారు.నూతనంగా ఆయిల్ పామ్ సాగు చేసేందుకు ముందుకు వచ్చిన రైతుల నుండి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు.అనంతరం ఆయిల్ పామ్ సాగు చేసి రైతులకు ఆదర్శంగా నిలుస్తున్న రైతు తక్కల్లపెళ్లి సత్యనారాయణ రావు ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో రామ్ చరణ్ ఆయిల్ ఇండస్ట్రీస్ జిఎం

# చిన్నారి స్వాతిక ను ఆశీర్వదించిన పిఎసిఎస్ చైర్మన్ మారం రాము



**తరంగాలు / నర్సంపేట ఆర్సీ :** నెక్కొండ మండలం తోపనపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కన్నెబోయిన కుమారస్వామి-రజిత దంపతుల కుమార్తె స్వాతిక సారి ఫంక్షన్ కి నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్, కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, కారింగుల సురేష్, గుంటుక సోమయ్య, కన్నెబోయిన వెంకన్న, బల్ల వెంకన్న, బండారు మురళీకృష్ణ, గడ్డం రమేష్, బండారు సమ్మయ్య, మట్టే వెంకన్న, మద్దికుంట్ల నాగేందర్, మాసం లక్ష్మయ్య, ఆరూరి కృష్ణ, కుల్ల సత్యనారాయణ, కైతోజు యుగేందర్, మాసం లక్ష్మయ్య, ఆరూరి బాబు, ఒంటెల పుల్లారెడ్డి, ఒంటెల సుధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ జన్మదిన వేడుకలు

**-కాంగ్రెసు నాయకుల ఆధ్వర్యంలో నిర్వహణ**

**-సీఎం చేపట్టిన మూసి ప్రక్షాళనకు బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా మోటాకొండూర్ మండలం కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ జన్మదిన వేడుకలను అంబెడ్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్, పట్టణ ప్రెసిడెంట్ ఆనంతుల నవీన్ రెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా నిరహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ దొరల గడిల పాలన నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించిన రేవంత్ రెడ్డీ జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రజల శ్రేయస్సుకొరకు అనేకరకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ అనతి కాలంలోనే ప్రజల ఆధారభిమనాలను చూరగోన్న ఘనత పొందిన మహోన్నత వ్యక్తిత్వం కలవాడు తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీకి దక్కిందన్నారు. అనంతరం సీఎం చేపట్టిన మూసి ప్రక్షాళన పాదయాత్ర కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేనులు బయలుదేరాయి. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు సిరబోయిన మల్లేష్ యాదవ్ మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైలం ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్ వార్డు సభ్యులు కంబోజు నాగరాజు కాంగ్రేస్ పార్టీ నాయకులు పల్లె శ్రీనివాస్ యువజన కాంగ్రెస్ నాయకులు గజారాజు సురేష్ కొరటి కంటి మహేష్ భూమండ్ల మహేష్ రేగు రమేష్ భూమాండ్ల బంగారి గడ్డం మహేష్ పాల్గొన్నారు.

## అదుపుతప్పి ద్విచక్ర వాహనం బోల్తా,యువకులకు తీవ్ర గాయాలు

**-108 అంబులెన్సులో ఎంజిఎం ఆసుపత్రికి తరలింపు**



**తరంగాలు/నర్సంపేట ఆర్సీ,08నవంబర్:** ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడడంతో ఇద్దరు యువకులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన దుగ్గొండి మండలంలోని వెంకటాపురం గ్రామ శివారు బీసీ కాలనీ వద్ద శుక్రవారం సాయంత్రం చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బీసీ కాలనీ వద్ద ప్రధాన రహదారిపై నుండి ద్విచక్రం వాహనంపై ఇద్దరు యువకులు వెళ్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదం సంభవించింది. యువకులు ద్విచక్ర వాహనంపై అధిక స్పీడ్ తో వెళ్తూ ప్రమాదానికి గురైనట్లు తెలిపారు.కాగా రోడ్డు ప్రమాదానికి గురైన యువకులు నల్లబెల్లి మండలం నందిగామ గ్రామానికి చెందిన చిమ్మ కార్తీక్,కంచ చంద్ర శేఖర్ గా గుర్తించారు.వారిని చికిత్స నిమిత్తం వరంగల్ లోని ఎంజిఎం ఆసుపత్రికి 108 అంబులెన్సు వాహనంలో తరలించారు.

## కోటి దీపోత్సవంను విజయవంతం చేసిన భక్తులందరికి ధన్యవాదములు



**కుత్బుల్లాపూర్ తరంగాలు** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో పవిత్ర కార్తీకమాసంను పురస్కరించుకొని గాజులరామారం కైలాష్ హిల్స్ శ్రీ నకులేశ్వరి దేవి సిద్ధిపీఠం ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి దీపోత్సవం కార్యక్రమం ఈ నెల 2 నుండి 6 వ తేది వరకు వేద పండితుల మంత్రోచ్చారణలు, పీఠాదిపతులు ప్రవచనాలు, నిత్య హోమాలు, సకల దేవ, దేవుతుల కల్యాణలు అంగరంగ వైభవంగా సాగాయి. ఈ సందర్బంగా కార్యక్రమ నిర్వాహకులు నందు స్వామి మాట్లాడుతూ..కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోనే గత ఐదు రోజులుగా ఎక్కడ కనివినీ ఎరుగని రీతిలో జరిగిన ఈ కోటి దీపోత్సవం కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో విచ్చేసిన భక్తులకు, అధిరథ మహారదులకు ఆయన ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. ఈ కార్యక్రమాలో పాల్గొన్న భక్తులకు, దీపోత్సవానికి సహాయ సహకారాలు అందించినవారందరికి సకల దేవుళ్ళ ఆశీస్సులు ఎల్లప్పుడు భక్తులపై ఉండాలని ఆయన ఈ సందర్బంగా భగవంతుడిని వేడుకున్నట్లుగా తెలిపారు.ఈ కార్యక్రమంలో అఖిలేష్ శర్మ, శివారెడ్డి, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోవద్దు

**-వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన**

**-నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి.**



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :** రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి నష్టపోవద్దన,ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని అమ్మి ప్రభుత్వం నిర్దేశించిన మద్దతు ధరను పొందాలని నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి అన్నారు. శుక్రవారం నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండలం రెడ్లవాడ సొసైటీ ఆధ్వర్యంలో గొట్లకొండ లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సంపత్ రావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బక్కి అశోక్,నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,మార్కెట్ డైరెక్టర్ లు దుడిమెట్ల కొమురయ్య, కున్సొత్ నైజం,మాజీ సర్పంచ్ శంకర్,గొట్ల కొండ గ్రామ పార్టీ అధ్యక్షులు రెడ్లవాడ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** కేసముద్రం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ నుముల రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్ కటింగ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళి నాయక్,డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన నడుస్తుందని, తక్కువ కాలంలోనే ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి ముఖ్యమంత్రి అయ్యారని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పేదలకు ఆరు గ్యారెంటీలు, మరియు అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చారని అందరి ఆశీస్సులు మెండుగా ఉండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోగ్యంగా ఉండాలని ఈ సందర్భంగా అభిలాషించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,బండారు దయాకర్,మాజీ జెడ్పిటిసి బండారు వెంకన్న,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల మురళి,మాజీ ఎంపీపీ కదిరే సురేందర్,మాజీ ఎంపీపీ మల్సూర్,వేముల శ్రీనివాస్ రెడ్డి, మధుగిరి సాంబయ్య, చిలువేరు సమ్మయ్య గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ సిహెచ్ వసంతరావు,వోలం రమేష్,ఎండి అయుబ్ ఖాన్,చింతకుంట్ల యాదగిరి, రమణారెడ్డి,కాకి విజయ, నూకల వెంకటేశ్వర్లు, పోకల శీను, చిట్ల సంపత్,రాంబాబు ,లింగాల నేతాజీ,మిట్టగడుపుల యాకూబ్, మెట్టు రవీందర్,పబ్బతి సారంగం, కడప రమేష్,తండ సంపత్, అరిగే విజేందర్,పరిపూర్ణాచారి,మండల నాయకులు,జిల్లా నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజి వార్డు సభ్యులు యువజన కాంగ్రెస్,మహిళా కాంగ్రెస్, తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదు వచ్చిన వెంటనే స్పందించాలి





**-అడవి దేవులపల్లి పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన డిఎస్పీ రాజశేఖర్ రాజు**



**తరంగాలు/అడవిదేవులపల్లి:** పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించాలని, సమస్యతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకాన్ని కల్పించే విధంగా, ఫిర్యాదు వచ్చిన వెంటనే స్పందించాలని, ప్రజలకు పోలీసులపై వున్న నమ్మకానికి తగ్గటుగానే పోలీసులు,నిజాయితీతో పనిచేయాలని మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు సూచించారు.శుక్రవారం అడవి దేవులపల్లి పోలీస్ స్టేషన్ ను డిఎస్పీ రాజశేఖర్ రాజు ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ముందుగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న డిఎస్పీ కి పోలీస్ అధికారులు స్వాగతం పలకగా పోలీసులు గౌరవ వందనం చేశారు.ఈ తనిఖీల్లో భాగంగా డిఎస్పీ రాజశేఖర్ రాజు స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగ్ కేసులు, నిందితుల అరెస్ట్,రౌడీ షీటర్ల వివరాలు,రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు, కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను డిఎస్పీ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టరు శేఖర్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకాన్ని పెంచే విధంగా విధులు నిర్వర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ జిలాని రమేష్, కానిస్టేబుల్లు నాగుల్, మీరా, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, విక్రమ్, పూర్ణ, ఆంజనేయులు, లాజర్, వెంకన్న, నాగయ్య,మొంగ్యా, తదితరులు ఉన్నారు.

# అర్హులైన స్థానికులకే ఇళ్ల స్థలాలు కేటాయించాలి



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:**
స్థానికంగా నివసిస్తూ అర్హులైన వారికే ఇళ్ల స్థలాలు కేటాయించాలని మండల తహసీల్దార్ కు యువకులు వినతి పత్రం అందజేశారు.కేసముద్రం మండలం భూక్యరామ్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 399లో ఇళ్ల స్థలాల పంపిణీలో వేరే గ్రామానికి చెందిన వారికి పంపిణీ చేయవద్దని,స్థానికంగా ఉంటూ అర్హులైన గిరిజన,దళిత ప్రజలకే ఇండ్ల పట్టాలు పంపిణీ చేయాలని స్థానికంగా నివసించే గిరిజన, దళిత ప్రజల పేరుతో కొందరు యువకులు కేసముద్రం మండల తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.నిజమైన గిరిజన, దళిత బిడ్డలకు ఇంటి స్థలాలు కేటాయించకుండా ఎటువంటి సంబంధం లేని కేసముద్రం స్టేషన్ కు చెందిన ప్రజలకు ఇవ్వడం వల్ల,స్థానికంగా ఉండే తమకు అన్యాయం జరిగిందని,స్థానికం కానీ వేరే గ్రామంలో నివసించే అనార్హులైన వారిని గుర్తించి వారి ఇళ్ల పట్టాలు రద్దు పరచి స్థానికంగా నివసించే గిరిజన, దళిత, నిరుపేద ప్రజలకు ఇళ్లపట్టాలు కేటాయించాలని వారు కోరారు.ఇట్టి ఇండ్ల పట్టాల వ్యవహారంలో సమగ్ర దర్యాప్తు చేసి తమకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్.రవి, ఎన్. సత్తి, ఎం.నారన్న,పి.రాజు,బి. నెహ్రూ,బి.చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నల్లబెల్లిలో ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు

**-కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి**



**తరంగాలు/నల్లబెల్లి:**
నల్లబెల్లి మండల కాంగ్రెస్ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి సీఎం రేవంత్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం తిరుపతి రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ఎల్లప్పుడూ ప్రజా సేవలో ఉంటూ జడ్పీటీసిగా తన రాజకీయ ప్రస్థానం మొదలుకొని నేడు ఉన్నతమైన ముఖ్యమంత్రి పదవిని అధిరోహించారని, ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు తీసుకున్న తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఎన్నో పథకాలను అమలు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారి శేఖర్ గౌడ్ ,మాలోతు చరణ్ సింగ్ ,అంగోతు పూల్ సింగ్ ,భూక్యా భావు సింగ్ ,కొలిపాక పైడి ,మాలోతు నమ్ము ,పోగుల కుమారస్వామి ,పులి రవి ,జరుపుల రమేష్ ,ఆంగోత్ రఘు తదితరులు పాల్గొన్నారు.

# వత్సవాయి మండలం.



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**
చిట్యాల గ్రామం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయానికి సంబందించిన స్థలంలో సుమారు 50 ట్రక్కుల ఇసుకను చిట్యాల గ్రామానికి చెందిన అందురి శ్రీనివాస రెడ్డి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ చేసినట్లు చిట్యాల వి ఆర్ ఓ. అయిన సురేష్ కుమార్ ఇచ్చిన రిపోర్ట్ పై వత్సవాయి ఎస్ ఐ . పి.ఉమామహేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణా రాష్ట్ర ప్రజల ఆరాధ్యుడు రేవంత్ రెడ్డి

**-రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
తెలంగాణా రాష్ట్ర ప్రజల ఆరాధ్యుడు,ఆశాకిరణం రేవంత్ రెడ్డి అని డీసీఎంఎస్ చైర్మన్,రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు.బర్త్ డే కేక్ కట్ చేసి,స్వీట్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కొత్వాల శ్రీనివాసరావు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి కారణజన్ముడని,తెలంగాణా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఘనత ఆయనదేనని అన్నారు.రైతులకు 2 లక్షల రుణమాఫీ,రైతు భరోసా,రైతు భీమా వంటి పథకాలు చేపట్టి రైతు బాంధవుడయ్యారని అన్నారు.రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రము మరింత అభివృద్ధి చెందుతుందని,కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదుగుతుందని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న అధ్యక్షత వహించగా కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి,కాల్వ భాస్కర్,మేదరమెట్ల వెంకటేశ్వరరావు,ఎస్ వి ఆర్



కే.ఆచార్యులు,కాపర్తి వెంకటాచారి, దొప్పలపూడి సురేష్, సాదం రామకృష్ణ, కాపా శ్రీను, మిరియాల కమలాకర్, ధర్మసోత్ ఉపేందర్, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, బత్తుల వెంకటేశ్వర్లు, డిష్ నాగేశ్వరరావు,మాజీ విఆర్ఓ భాస్కర్ రావు,ఎస్ కే.చాంద్ పాషా,దారా చిరంజీవి,నల్లమల్ల సత్యం,పులి సత్యనారాయణ,వాసుమల్ల సుందర్ రావు,పైడిపల్లి మహేష్,వుండేటి శాంతివర్ధన్,పాకలపాటి రోశయ్య చౌదరి,మస్నా శ్రీను,యమ్మన మల్లిఖార్జున్,భూక్యా గిరి ప్రసాద్,జర్పుల లింగ్య నాయక్,సామా వెంకట్ రెడ్డి,గంధం నర్సింహారావు,శనగ రామచందర్,జీవం రెడ్డి,బానోత్ బాలాజీ,నూనావత్ దేవా,గుడివాడ నారాయణ,నక్కా నర్సింహారావు,కామాచారి,కిలారు నాగ మల్లేశ్వరరావు,జాలే కరుణాకర్ రెడ్డి,కటుకూరి శేఖర్,నందిగామ జయరాజ్,G నాగేశ్వరరావు, ధరావత్ రవితేజ, బానోత్ కోటి,ఏలూరి రామారావు, నాగారం కాలనీ ప్రసాద్,శెట్టి కమలాకర్, భరద్వాజ్, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతతో కూడిన ఉచిత సమాన విద్యను అందించాలి

**-పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు**

**తరంగాలు/నర్సంపేట ఆర్సీ, 08నవంబర్:**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ,ప్రైవేట్,కార్పొరేట్ విద్య అంటూ దేశంలో అసమానతలతో కూడిన విద్యా విధానాన్ని పెంచి,పోషిస్తూ కొనసాగిస్తున్నారని, తక్షణమే విద్యార్థులందరికీ కుల,మత,ఆర్థిక తారతమ్య భేదాలు లేకుండా ఉచితంగా నాణ్యమైన సమాన విద్యను అందించాలని పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు అలువాల నరేష్ లు ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.శుక్రవారం నర్సంపేట డివిజన్ కేంద్రంలో పి.డి.ఎస్.యు. విద్యార్థి అమరవీరుల చిత్రపటాలకు పూలతో ఘనంగా నివాళులర్పించి,వారి పోరాట త్యాగాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా బి.నరసింహా రావు,అలువాల నరేష్ లు మాట్లాడుతూ దేశంలోని దళిత,గిరిజన,బడుగు,బలహీన వర్గాల పేద విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా యూజీసీ ఫెలోషిప్స్ అందించకుండా కేంద్రంలో నరేంద్ర మోడీ, గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న 6,500 కోట్ల రూపాయల స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్




విడుదల చేయకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు విద్యా రంగాన్ని సంక్షోభంలోకి నెడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.బిజెపి ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా కాషాయకరించి విద్యార్థుల్లో కుల,మత విద్వేషాలు రెచ్చగొట్టే చర్యలకు పూనుకుంటున్నదని తెలిపారు. విద్యార్థులంతా కులమతాలకతీతంగా ప్రశ్నించే తత్వాన్ని,ప్రగతిశీల భావజాలంతో కూడిన శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకొని,రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కులను,దేశ లౌకిక వ్యవస్థను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.విద్యారంగ సమస్యల పరిష్కారం,విద్యార్థుల హక్కుల కోసం, శాస్త్రీయ విద్య,సమానత్వ సమాజ స్థాపనే ధ్యేయంగా పోరాడుతూ విప్లవ విద్యార్థి ఉద్యమంలో అమరులైన జార్జిరెడ్డి,జంపాల చంద్రశేఖర్ ప్రసాద్,శ్రీపాద శ్రీహరి,కోలా శంకర్, దుస్సా చేరాలు,బొమ్మ సాంబయ్య,రంగవల్లి, మారోజు వీరన్నల పోరాట స్ఫూర్తితో నేటి విద్యార్థులు ఉద్యమించి శాస్త్రీయ విద్య, సమానత్వ సమాజాన్ని సాధించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. నర్సంపేట డివిజన్ నాయకులు రాజు,అభిరామ్, సంపత్,రాజేష్,రాహుల్,వినీత్,హర్షవర్ధన్,వివేక్, సృజన, మౌనిక,శ్వేత,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబం,పౌరుల అవసరాలు తెలుసుకోవడానికి కుటుంబ సమగ్ర సర్వే

**-రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి**
**-దేశానికే రోల్ మోడల్ గా తెలంగాణ రాష్ట్రం.. మంత్రి**
**-ఖమ్మం రూరల్ మండలం కోట నారాయణపురం లో కుటుంబ సమగ్ర సర్వే ను ప్రారంభించిన మంత్రి**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సామాజిక, ఆర్థిక,విద్య,ఉపాధి,రాజకీయ సర్వే కి కుటుంబ సమగ్ర సర్వే చేపట్టినట్లు రాష్ట్ర రెవెన్యూ,హౌజింగ్,సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శుక్రవారం మంత్రి,ఖమ్మం రూరల్ మండలం కోట నారాయణపురం గ్రామంలో కుటుంబ సమగ్ర సర్వే ప్రక్రియను ప్రారంభించారు.గ్రామంలోని షేక్ ఇస్మాయిల్ ఇంటికి వెళ్లి,సమగ్ర సర్వే ప్రారంభించారు. సర్వే లో సూచించిన ప్రశ్నలు అడిగి,నమోదు చేయించారు.మరింత అభివృద్ధి కి స్పష్టమైన ప్రణాళిక రచనకు సర్వే అని, ఎటువంటి అపోహలు లేకుండా సర్వే కు ప్రజలు సహకరించాలని మంత్రి అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రతి కుటుంబం, వార్డు,గ్రామం, నియోజకవర్గం,జిల్లా సమగ్ర సర్వే చేపట్టితే,ఏ వర్గానికి



ఏం కావాలో తెలుస్తుందని,ప్రభుత్వానికి ఆ దిశగా చర్యలకు అవకాశం కలుగుతుందని అన్నారు.సమగ్ర సర్వే మొక్కుబడిగా కాక,క్షుణ్ణంగా చేయాలనే తలంపుతో ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుందని మంత్రి తెలిపారు.75 కాలంలతో కుటుంబ సర్వే చేపట్టడం జరుగుతుందని,దీనివల్ల కులం, మతం అన్నదాని కంటే,సమాజంలో ప్రతి కుటుంబం/పౌరునికి ఏ అవసరాలు ఉంటాయో,ఏ ప్రాంతానికీ, ఏ ఊరికి ఏం అవసరాలు ఉన్నాయో పూర్తిగా తెలుస్తుందని, తద్వారా పరిష్కారానికి మార్గం చూడొచ్చని మంత్రి అన్నారు.జిల్లాలో 536335 కుటుంబాలను గుర్తించినట్లు, ఇండ్ల జాబితా పూర్తితో వీటి సంఖ్య పెరగవచ్చని అన్నారు.ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేషన్ బ్లాక్ గా చేపట్టినట్లు, మొత్తం 3654 ఎన్యుమరేషన్ బ్లాకులుగా చేసి, 3810 మంది ఎన్యుమరేటర్లు, ప్రతి 10-15 మంది ఎన్యుమరేటర్లకు ఒక సూపర్వైజర్ చొప్పున 317 మంది సూపర్వైజర్లు,ప్రతి నియోజకవర్గానికి ఒక సీనియర్ అధికారిని ఇంచార్జి గా,ప్రతి మండలానికి జిల్లా అధికారిని ప్రత్యేక అధికారిగా నియమించినట్లు మంత్రి అన్నారు. ఏరోజుకారోజు చేపట్టిన సర్వేని కంప్యూటర్ లో ఫీడింగ్ కు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. బడుగు,బలహీన, దళిత, గిరిజన వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని మంత్రి అన్నారు.దేశంలోనే ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలపాలని, అధికారులు, ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయమే కాక, బాధ్యతగా నిర్వర్తించాలని,ఏ చిన్న పొరపాటు, తప్పిదం జరగకుండా పూర్తి పారదర్శకంగా పూర్తి చేయాలని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఎన్యుమరేటర్లకు మంత్రి సర్వే కిట్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి. శ్రీజ,మండల ప్రత్యేక అధికారిణి/జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, నియోజకవర్గ అధికారి/అదనపు డిఆర్డీవో నూరొవుద్దీన్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్,ఎంపిడిఓ కుమార్, ఎంఇఓ శ్రీనివాసరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**-కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి**



**తరంగాలు /నర్సంపేట ఆర్సీ :** నెక్కొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి బాణసంచా కాల్చి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బక్కి అశోక్,మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన కృషిని గుర్తు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రజాపాలన కొనసాగిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు,కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు లావుద్య తిరుమల్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గై లక్ష్మణ్ ఆమార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి. ఏ జి పి బండి శివకుమార్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి, ఈదునూరి సాయి కృష్ణ, ప్రభాకర్ రావు,గై లక్ష్మణ్, బొల్ల శివకుమార్, పోలిశెట్టి భాను ప్రకాష్, ఆవుల శ్రీనివాస్, రామారపు రాము, ముద్రబోయిన శ్రీకాంత్, మోటం కిట్టు ఈదునూరిప్రభాకర్,రాజు, వివిధ గ్రామాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చింతల సుజాత కుటుంబాన్ని పరామర్శించిన సఖి జాతీయ మహిళా మండలి

**-నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో** ఖమ్మంలో వైయస్సార్ నగర్ కాలనీలో నివాసముంటున్న చింతల సుజాత కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.చింతల సుజాత భర్త రవికుమార్ కూతురు లేఖ కొడుకు వెంకట్ సఖి జాతీయ మహిళా మండలి నుండి పెద్ద సంఖ్యలో మహిళలు వెళ్లడం వల్ల మాకు ఇంత పెద్ద కుటుంబం ఉన్నదా అని మమ్మల్ని పట్టుకొని బాధపడిన సంఘటన జీవితంలో మర్చిపోలేము. చింతల సుజాత కి 3 టిక్కీల బియ్యం, వాళ్ల పిల్లల చదువులకయ్యే ఖర్చులు భరిస్తామని ఫౌండర్ అండ్ చైర్మన్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు. సఖి జాతీయ మహిళా మండలి నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ చింతల సుజాత కుమారుడు వెంకట్ ఇంజనీరింగ్ చదువుతున్నాడు. కూతురు లేఖ శ్రీ డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నది. వారికి చదువుకయ్యే ఖర్చులను సఖీ జాతీయ మహిళా మండలి భరిస్తుందని ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అనికా గౌరీ, రాయల సంధ్య, గంగుల శ్రీదేవి, దండమూడి గిరిజ, దిరిశాల ఉమా,మహేశ్వరం మాధవి, దుగ్గిరాల కోటేశ్వరి, సున్నం దీప్తి, అన సూర్య, ఎస్ నాగమణి,రేణుక, కల్వకుంట్ల శాంతి, బల్లెం స్వరూప, కేశవపట్నం రాజ్యలక్ష్మి, ఊటుకూరు సింధు, రమాదేవి, రమణి, వేగినాటీ ఉమాదేవి ,షేక్ చాంద్ బి,కొత్తగా చేరిన మహిళలు 10మంది పాల్గొన్నారు.

# మూసీ పునరుజ్జీవ పాదయాత్రలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** ఒకనాడు మంచి నీటిని అందించిన మూసీ ఇప్పుడు మురికి కూపంగా మారి విషాన్ని చిమ్ముతోంది. పాలకులు పగ పట్టారా దేవుడు శాపం పెట్టిండా అని మూసీ పరివాహక ప్రాంత ప్రజలు బాధపడుతున్నారు. మూసీపునరుజ్జీవింప చేయాలని కోరుతున్నారు. ఈ ప్రాంతంలో కులవృత్తులు చేసుకునే పరిస్థితి లేదు.ఇక్కడి చెరువుల్లో చేపలు బ్రతికే పరిస్థితి లేదు. ఇక్కడ పండిన పంటలను తినే పరిస్థితి లేదు. ఇక్కడ పశువుల పాలు తాగాలన్నా ఆలోచించాల్సిన దుస్థితి. పాడిపంటలతో ఎంతో సంతోషంగా బతికిన ఇక్కడి ప్రజలు. ఇపుడు భూములు అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చింది. బీఆరెస్ నేతలకు దోచుకోవడమే తప్ప ప్రజలకు మేలు చేయడం తెలియదు. అందుకే మూసీ ప్రక్షాళనను అడ్డుకోవాలని చూస్తున్నారు. మూసీ ప్రక్షాళనకు అండగా ఉంటామని చెప్పిన కమ్యూనిస్టు సోదరులకు ధన్యవాదాలు.మూసీ కాలుష్యంతో ఇక్కడి ప్రజలు అణుబాంబు కంటే ప్రమాదాన్ని ఎదుర్కోబోతున్నారు.వరంగా ఉండాల్సిన మూసీ శాపంగా మారుతోంది. అందుకే మూసీ ప్రక్షాళన చేయాలో లేదో ఒక్కసారి ఆలోచించండి. మోదీ గుజరాత్ ను బాగు చేసుకోవచ్చు కానీ మేం మూసీని బాగుచేసుకోవద్దా. ఇది నా జన్మదినం కాదు. ఇక్కడికి రావడంతో నా జన్మ ధన్యమైంది.సంగెం శివయ్యను దర్శించుకుని సంకల్పం తీసుకున్నా. మూసీ ప్రక్షాళన చేసి తీరుతాం. బుల్డోజర్లకు అడ్డు పడతామంటున్న వాళ్లు వాళ్ల పేర్లు ఇవ్వండి.మా నల్లగొండ ప్రజలతో వచ్చి మీపై బుల్డోజర్లు తీసుకెళ్లకపోతే నేను పేరు మార్చుకుంటా. బుల్డోజర్లకు అడ్డుపడతామని మాట్లాడుతున్న బిల్లా రంగాలు ధైర్యం ఉంటే తారీఖు చెప్పండి. మా వెంకన్నను బుల్డోజర్ పై ఎక్కిస్తా మా ఎమ్మెల్యే సామెల్ తో జెండా ఊపిస్తా. మూడు నెలలు జైలుకు పోతేనే నీకు దుఃఖం వస్తే మూసీ పరివాహక బిడ్డల జీవితాలు పోతుంటే నీకు పట్టదా? నల్లగొండ ప్రజలు నీకు ఓట్లు వేయలేదనా కేసీఆర్ ?మూసీ ప్రక్షాళన అడ్డుకోవాలని చూస్తున్నావ్ నల్లగొండ జిల్లా పౌరుషాల గడ్డ మూసీ ప్రక్షాళనను అడ్డుకుంటే మూసీలోనే పాతరేస్తారు. వాళ్ల అవినీతి కోసం, వాళ్ల దోపిడీ కోసం మూసీని అడ్డుకోవాలని చూస్తున్నారు. మూసీ పునరుజ్జీవం జరిగి తీరుతుంది. ఇవాళ్టి పాదయాత్ర ట్రైలర్ మాత్రమే. అసలు సినిమా ముందుంది. బిల్లా రంగాలకు సవాల్ విసురుతున్న. 2025 జనవరి మొదటి వారంలో వాడపల్లి నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర మొదలు పెడతా. బిల్లా రంగాలు రావాలి మిమ్మల్ని ఇక్కడి ప్రజలు రానిస్తారో నడుముకు తాడుకట్టి మూసీలో ముంచేస్తారో చూద్దాం అని అన్న సీఎం రేవంత్ రెడ్డి.



# యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు

**-సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు**




**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట:** యాదగిరి లక్ష్మి నరసింహ స్వామిని మండలంలోని కట్ర్యాల గ్రామ కాంగ్రెస్ నాయకులు వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్యతో కలిసి దర్శించుకున్నారు.భువనగిరి లోని యాదాద్రిలో వర్ధన్నపేట మండలంలోని కట్ర్యాల గ్రామానికి చెందిన నరుకుడు వెంకటయ్య నూతనంగా వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులు కావడంతోపాటు,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా శు క్రవారం యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామిని కాంగ్రెస్ నాయకులతో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు మహ్మద్ చోటు,నాంపల్లి రవి,తీగల సునీత,కట్ర్యాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండారి సతీష్,గజ్జెల సదయ్య,మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్, మండల ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కందిక ఎల్లస్వామి,వలి,తదితరులు పాల్గొన్నారు.

## 50 వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** జీవన సంధ్య వయోవృద్ధుల ఆశ్రమ నిలయంలో శుక్రవారం నాడు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఈరోజు 50 వ డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యువ నాయకులు తుమ్మల యుగంధర్,పాల్గొని జీవన సంధ్య వృద్ధాశ్రమంలో వృద్ధుల చేత కేక్ కట్ చేయించి వారికి దుప్పట్లు,పండ్లు బ్రెడ్ మరియు మధ్యాహ్న భోజనాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు జీవించాలని ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నానని అన్నారు.పేద ప్రజలకు మరెన్నో కొత్త కొత్త పథకాలు తీసుకువచ్చి పేద ప్రజలను ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 50వ డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు రఘు,నాని,ఇసాక్,రూపక్,పవన్ ఖమ్మం పట్టణ బీసీ సెల్ నాయకులు వేల్పుల రామకృష్ణ కొట్టే చార్లిస్ గారు పెరుమళ్ళ నరేష్ గారు తదితరులు పాల్గొన్నారు.

## సంస్కార వికాస సాధన యోగ విజ్ఞాన శిబిరం



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంస్కార వికాస సాధన యోగ విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థుల సమగ్ర వికాసానికి సమావేశం ఏర్పాటు చేయనైనది. ఈ కార్యక్రమము ఆచార్య రమేష్ ,మోటివేషనల్ స్పీకర్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. నేటి బాలలు రేపటి ఉత్తమ పౌరులుగా తయారు కావాలంటే బడిలో నాణ్యమైన విద్యా బోధనతో పాటు, యోగ విజ్ఞానం, సాంస్కృతిక కార్యక్రమాలు, సంస్కార సాధన జరగాలి. విద్యార్థులలో సంస్కార సాధన కోసం విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలకు ఆహ్వానించి విద్యార్థుల చేత వారి తల్లిదండ్రులకు పాదపూజ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తాజామాజీ జెడ్పిటిసి నరేందర్ గుప్త, పదివేల రూపాయలు, సోలిపురం నర్సింహారెడ్డి బిజెపి నాయకులు5000 రూపాయలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ కె శ్రీనివాసరావు 20వేల రూపాయలు ఆర్థిక సహకారం అందించినందుకు విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చాడ లక్ష్మి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు జి.వెంకట నరసయ్య, పి.శంకర్, ఎస్.విజయ్ కుమార్ రెడ్డి, షమీం బేగం, త్యాగరాజా చారి, పి. శేఖర్, సమీనా బేగం, నాగమల్లు, రవీందర్, విజయ పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ జన్మదిన వేడుకలు



**తరంగాలు, డోర్నకల్ ఆర్సీ :** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ జన్మదిన వేడుకలను అంబెడ్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జనుకల రమేష్, ఆధ్వర్యంలో ఘనంగా నిరహించడం జరిగింది. జినుకల రమేష్ మాట్లాడుతూ దొరల గడిల పాలన నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించిన రేవంత్ రెడ్డీ జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రజల శ్రేయస్సుకొరకు అనేకరకాల సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ అనతి కాలంలోనే ప్రజల ఆధారభిమనాలను చూరగొన్న ఘనత పొందిన మహోన్నత వ్యక్తిత్వం కలవాడు తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డీ కి దక్కిందన్నారు. . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి, ఇర్రి లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్, గ్రామ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ , , సీనియర్ నాయకులు ఎండీ. మహబూబ్ ఖాన్, అలవాల శ్రీనివాస్, నెల కుర్తి చంద్రారెడ్డి, అయిలయ్య , ఉప్పలయ్య గౌని యాదగిరి, చల్ల మధుకర్ రెడ్డి కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు చిర్ర సతీష్ కాస యాకయ్య, మున్వర్ దొమల యాదగిరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటీజన్స్ చట్టం పట్ల అవగాహన కల్పిద్దాం

**-హన్మకొండ ఆర్డీఓ ను కలిసిన సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు సభ్యులు**




**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**
సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు ద్వారా వృద్ధులకు మరిన్ని సేవలు అందిద్దామని,సీనియర్ సిటిజన్స్ చట్టం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిద్దాం అని,కలిసి కన్వర్జెన్సితో పని చేద్దామని హన్మకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్ అన్నారు.శుక్రవారం సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ కోర్టు మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి,సీనియర్ సిటిజన్స్ ఫోరం అద్యక్షుడు డాక్టర్ చంద్రమౌళి,సెక్రటరీ దేవాచారి,సరళ లు నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ రాథోడ్ రమేష్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి,ఆయనతో పలు అంశాలపై చర్చించారు.జిల్లాలోని ట్రిబ్యునల్ కోర్టుకు వస్తున్న కేసులు ఇప్పటి వరకు పని చేసిన తీరును డాక్టర్ అనితా రెడ్డి వివరించారు.ఇక ముందు పని చేయాల్సిన విషయాల గురించి చర్చించుకోవడం జరిగిందన్నారు.సీనియర్ సిటిజన్స్ చేత నడపబడుతున్న సీనియర్ సిటిజన్స్ మాసపత్రికను ఆర్డీఓ రమేష్ కు అందజేశారు.ఈ కార్యక్రమంలో రజినీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## రామన్నగూడెంలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**తరంగాలు -నర్సింహులపేట**
మండలంలోని రామన్నగూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎండి. మహబూబ్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు గుండ గాని వెంకన్న, కొండ్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొత్త నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ బేతమల్ల వెంకన్న, తోకల వెంకట్ రెడ్డి, కొత్త జన్నయ్య,మహమ్మద్ జానీ, చలమల్ల అంజయ్య, మైబు రెడ్డి,మేక వెంకట్ రెడ్డి, యాకుబ్ జాని, వీరాచారి, రవి , దడిగల బిక్షం అశోక్ రెడ్డి, జంగం యాదగిరి, శంకర్ తదితరులు పాల్గొన్నారు

## మెడికల్ క్యాంపును సందర్శించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య.





**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**
జగ్గయ్యపేట నియోజకవర్గం వత్సవాయి మండలం కన్నె వీడు గ్రామంలో చిల్లకల్లు న్యూ హెూప్ మినిస్ట్రీస్ వారిచే నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపు ను శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య సందర్శించారు. ఈ సందర్భంగా న్యూ హెూప్ మినిస్ట్రీస్ ద్వారా పేద ప్రజలకు చేస్తున్నటువంటి సేవలను తాతయ్య కొనియాడారు.ఈ కార్యక్రమంలో న్యూ హెూప్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు పి. ప్రభుదాస్ ఫిలిప్, వడ్లమూడి రాంబాబు, కర్నాటి రఘు, ఆదిమల్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్కచెల్లెమ్మ లందరికీ తోడుగా ఉంటా

**– మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర .**



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో.**
జగ్గయ్యపేట పట్టణం లోని స్థానిక బాలికల ఉన్నత పాఠశాల నందు ఇంటర్మీడియట్ చదువుతున్న బాలికలకు శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యం లో చైర్మన్ సొంత నిధులతో యూనిఫాం పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ పిల్లలందరికీ చదువుతో పాటుగా క్రమశిక్షణ కూడా అలానే ఉండాలని, క్రమశిక్షణ తో మంచి పిల్లలుగా ఉండాలని, ఎల్లప్పుడూ మంచిమాటలు వినాలని,చెడు అలవాట్లు మానుకోవాలని,ఆరోగ్యకరంగా ఉండటానికి యోగ లాంటి మంచి అలవాట్లు అలవర్చుకోవాలని, తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితులను చూసి వారి ఎంతో కష్టపడి చదివిస్తున్న వారి కష్టాలను చూసైనా వారి కష్టాలను తీర్చాలని,ఇప్పుడు సమాజం లో డబ్బు సంపాదించడం లో పోటీ ఉందని, మీరు అలా కాకుండా మంచి చేస్తూ, మంచి చేయడంలో పోటీ పడాలని, కన్న తల్లిదండ్రులను,పుట్టిన ఊరిని, చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఎప్పుడు మర్చిపోకూడదు అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ మహిళలను చదువు మాత్రమే నిలబెడుతుందని, మంచిగా చదువుకొని మీ తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని, దసరా ముందు ఒక కార్యక్రమంలో ఇంటర్మీడియట్ పిల్లలకు యూనిఫాం లేక ఇబ్బంది పడుతున్నారని ప్రిన్సిపాల్ మా దృష్టికి రావడం తో యూనిఫాం ఏర్పాటు చేస్తామని పిల్లలకు హామి ఇవ్వడం జరిగిందని,కనుక మన ప్రియతమ నాయకులు తాతయ్య చేతుల మీదుగా మీకు యూనిఫాం పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని, ఇది ఒక్కటే కాకుండా ఏ ఆడపిల్లకు కష్టం వచ్చినా తోడుగా ఉంటామని, మంచిగా చదువుకునే పేద పిల్లలకు భవిష్యత్తు లో ఉన్నత విద్య అందించడం లో సహాయం చేస్తానని తెలియజేశారు.ఎన్ని కార్యక్రమాలు చేసిన రాని ఆనందం ఈరోజు మాకు కలిగిందని, సంతృప్తి గా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ చిట్టి బాబు, ప్రిన్సిపాల్ వాణి, కౌన్సిలర్లు గొట్టే నాగరాజు,నోముల రఘు, దువ్వల రామకృష్ణ, గింజపల్లి కృష్ణ, విద్యా కమిటీ చైర్మన్ శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

# అటుకెక్కిన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల అమలు

**-బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరు అయిన పనులకు శంకుస్థాపనలా**
**-తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి**



**తరంగాలు ప్రతినిధి /వర్ధన్నపేట:**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయిందని,ఆరు గ్యారెంటీల అమలును అటుకెక్కించి హైడ్రా,మూసీ పునరుజ్జీవం పేరుతో రాష్ట్ర ప్రజలను తప్పు దోవ పట్టిస్తుందని వర్ధన్నపేట మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు ఆరోపించారు.శుక్రవారం వర్ధన్నపేట పట్టణంలోని ఎంఎంఆర్ గార్డెన్స్ లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తూల్ల కుమారస్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు,మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి,మాజీ ఆత్మ చైర్మన్ గుజ్జ గోపాల్ రావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుజ్జ సంపత్ రెడ్డి లు హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు అయి సంవత్సరం అయిన ఆరు గ్యారంటీలు ఇవ్వడానికి చేతకాలేదు,ఆరు గ్యారంటీలు ఎందుకు ఇవ్వరు,ఇందిరమ్మ ఇల్లు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం పథకాల పేర్లు మార్చింది తప్ప ఏ ఒక్క పథకాన్ని అమలు చేయడం లేదన్నారు.కుడి చేతితో ఇచ్చి ఎడమ చేతితో లాక్కోవడమే కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి అని విమర్శించారు.పరిపాలన సజావుగా నడపటం చేతకాదని ఒప్పుకొని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కుమారస్వామి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే సుమారు 24కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని,నాటి ప్రభుత్వం ఇచ్చిన నిధులను, పనులనే నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో చేపట్టినట్లు చెప్పుకొని శంకుస్థాపనలు చేయడం సిగ్గుచేటని అన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు.రైతు రుణమాఫీ పూర్తిగా చేయకుండా రైతులను మోసం చేశారని అన్నారు.పంటకు 500మద్దతు ధర కూడా ఇవ్వడం లేదని,ఒక్క గింజ కూడా ప్రభుత్వం కొనడం లేదని దుయ్యబట్టారు.గ్రామాల్లో వేసే శిలాఫలకాలు గ్రామాల్లో వేయకుండా,గ్రామాల్లోకి వెళ్లకుండా పట్టణంలో శిలాఫలకం వేసి శంకుస్థాపన చేయడం విడ్డూరంగా ఉందన్నారు.మాజీ జడ్పీటీసీ మార్గం బిక్షపతి మాట్లాడుతూ మండలంలోని 15గ్రామాల్లో 15 మహిళా సమైక్య భవనాలు,కుల సంఘాల భవనాలకు గత ప్రభుత్వంలోనే నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయినా ఇప్పటి వరకు గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి పనులు జరగడంలేదని తెలిపారు.కేఎన్ఆర్ సహకారంతో సీఎస్ఆర్ నిధుల నుండి వర్ధన్నపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేసి నిధులు మంజూరు చేసి పనులు కూడా పూర్తి చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావచ్చిన ఒక్క పింఛన్ కూడా కొత్తది ఇవ్వలేదని ఎద్దేవా చేశారు.మాజీ ఆత్మ చైర్మన్ గుజ్జ గోపాల్ రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం లోనే సమగ్ర కుటుంబ సర్వే చేయడం జరిగిందని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కుల గణన చేసేందుకు స్థానిక ఎన్నికల్లో లబ్ది పొందేందుకు కుటుంబ సర్వే చేపట్టిందని ఆరోపించారు.75 ప్రశ్నలతో సర్వే చేయడం అంటే ప్రజలను వేరు చేసేందుకా లేక ప్రజలకు లబ్ది చేకూరెందుకా అని ప్రశ్నించారు. కుటుంబ సర్వే ద్వారా ప్రజల మూడ్ ను డైవర్ట్ చేసి ప్రభుత్వ తప్పిదాలను కప్పి పుచ్చుకోవాలనే ప్రయత్నం చేస్తుందన్నారు.ఈ సమావేశంలో పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కొండేటి శ్రీనివాస్,కౌన్సిలర్ తోటకూరి రాజమణి, నాయకులు పెంచికల కుమారస్వామి, పూజారి రఘు,పిట్టల రాజు,ఐత ఎల్లయ్య,పస్తం రాజు, మన్నూరు సోము,కొండేటి సుధాకర్,ఎండీ రహీమ్, వసంత్ నాయక్,రాము నాయక్,రామన్న నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# జగ్గయ్యపేటను స్వచ్ఛ జగ్గయ్యపేటగా మారుస్తాం..





**-ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య.**

**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో:**
జగ్గయ్యపేట పట్టణంలోని స్థానిక ఊర చెరువు తో పాటు పరిసర ప్రాంతాలను శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊర చెరువును పర్యాటక కేంద్రంగా మారుస్తామని,చుట్టుపక్క పరిసర ప్రాంతాలన్నీ చెత్త లేకుండా చెరువులు సైతం అభివృద్ధి పరుస్తామన్నారు. చెరువులో పేరుకుపోయిన తూటాను ఇప్పటికే తీసివేసేందుకు కృషి చేస్తున్నామని,అకాల వర్షాల వల్ల చెరువు చుట్టుపక్కల మొత్తం గడ్డి పెరిగిపోయి వాకింగ్ ట్రాక్ పై నడిచేందుకు వీలు లేకుండా ఉందని వారం రోజుల్లో పూర్తిస్థాయిలో వాకింగ్ ట్రాక్ను పునరుద్ధరిస్తామని తెలియజేశారు. అలాగే పూల చెరువు చుట్టుపక్కల ఉన్నవారు ఎవరు కూడా ఇంటిలో చెత్తను చెరువు పరిసర ప్రాంతాలు విసిరేయకుండా మున్సిపాలిటీ వారి ఆటోలో వేయాలన్నారు.కొంతమంది ఆకతాయిలు రాత్రి సమయంలో ఇక్కడ మద్యం సేవిస్తున్నారని ప్రజలు తెలియజేశారని ఇప్పటికే స్థానిక పోలీసువారికి తెలియజేయడమైనదని శుక్రవారం నుంచి రోజు రాత్రి సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తామని ఎస్సై తెలియజేయడమైనదని అన్నారు. నిరుపయోగంగా పడి ఉన్న బీసీ కమ్యూనిటీ భవనంను త్వరలోనే ఆక్షన్ ద్వారా ఎవరికో ఒకరికి శుభకార్యాల నిమిత్తం కేటాయిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగాపురం రాఘవేంద్రరావు, కమిషనర్ రామ్మోహన్, కన్నెబోయిన రామలక్ష్మి, గింజుపల్లి వెంకట్రావు, సూర్యదేవర రాంప్రసాద్, సామినేని మనోహర్, గొట్టే నాగరాజు, వేదులాపురి సైద, కర్ల జోజి, పూసల పుల్లారావు, శానిటరీ ఇన్స్పెక్టర్ రాంబాబు, షేక్ మాబ్మియా , గాలం శ్రీను, షేక్ అక్బర్, పితాని శ్రీనాథ్, కావేటి కోటి, మార్తి అచ్చయ్య, సర్వేపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

# అలుపెరుగని బహు దూరపు బాటసారి అంజనీ కుమారి







**-అంజనీ కుమారికి సాంఘిక,సాంస్కృతిక సేవారత్న అవార్డు**

**తరంగాలు ప్రతినిధి/హైదరాబాద్:** ప్రముఖ సామాజిక సేవకురాలు పీవీపీ అంజనీ కుమారికి ప్రతిష్టాత్మకమైన సాంఘిక,సాంస్కృతిక సేవారత్న అవార్డు దక్కింది.హైదరాబాద్ లోని శ్రీ బాలాజీ ఆర్ట్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్యాగరాజ గాన సభలో పి సుశీల సంగీత విభావరి 153 వ ఎపిసోడ్ జరుగుతున్న సందర్భంగా శ్రీ బాలాజీ ఆర్ట్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీరామోజీ దైవాజ్ఞ శర్మ చేతుల మీదుగా సాంఘిక, సాంస్కృతిక సేవారత్న అవార్డును ప్రముఖ సామాజిక సేవకురాలు పీవీపీ అంజనీ కుమారి అందుకున్నారు. అమితాబ్ బచ్చన్ రేఖా పుట్టినరోజు సందర్భంగా ప్రకటించిన అవార్డులలో భాగంగా పీవీపీ అంజనీ కుమారికి సాంఘిక,సాంస్కృతిక సేవారత్న అవార్డును నిర్వాహకులు ప్రకటించారు. ఈ సందర్భంగా




అవార్డు గ్రహీత అంజనీ కుమారి మాట్లాడుతూ శ్రీ బాలాజీ ఆర్ట్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఫౌండర్ శ్రీరామోజీ దైవాజ్ఞ శర్మ అంటే సాంఘిక,సంగీత, సాహిత్య కుటుంబ వ్యవస్థ అని అన్నారు.క్రమశిక్షణ కలిగిన వ్యక్తి,వారి కుటుంబం ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని అన్నారు.రామోజీ కొత్తవాళ్లకు మంచి ప్లాట్ ఫామ్ ఇస్తూ గాయని, గాయకులను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. సామాజిక సేవా రంగంలో మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ,కొత్త వారిని ప్రోత్సాహిస్తూ అందరికి ఆదర్శంగా నిలవాలని కోరారు. తమ కుటుంబంలో సభ్యురాలిగా భావించి సేవా కార్యక్రమాల్లో తనకు అవకాశం కల్పిస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.దైవాజ్ఞ శర్మ మాట్లాడుతూ అనేక మంది డబ్బు కోసం కార్యక్రమాలు చేస్తుంటారని కానీ రామోజీ మాత్రం సమాజాన్ని చైతన్యం చేసే విధంగా కొత్త ప్లాట్ ఫామ్ ఇస్తూ నిరంతరం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉన్నతమైన ఆశయాలు కలిగిన రామోజీ, న్యాయ విభాగంలో ఉద్యోగం చేస్తూ సమాజ సేవలో అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ అలుపెరుగని బహు దూరపు బాటసారిగా సేవా కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. తన చేతుల మీదుగా అంజనీ కుమారికి అవార్డు అందజేయడం ఆనందంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో గాయని, గాయకులు తమ పాటలతో అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో గాయని, గాయకులు రామలక్ష్మి, నాగమణి, కుమారి అనురాధ,వెంకటలక్ష్మి,సిరి, సుబ్రహ్మణ్యం, అనురాధ, గోవింద,లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులతో కలెక్టర్ డా.సత్య శారదా సమీక్ష సమావేశం





**తరంగాలు ప్రతినిధి/ వరంగల్ :** జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం ఎయిర్పోర్ట్ నిర్మాణంలో భూమి కోల్పోయిన రైతులతో వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారదా సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, సంబంధిత అధికారులతో పాటు ఎయిర్ పోర్ట్ నిర్మాణం నకు భూసేకరణలో భాగంగా రైతులతో అభిప్రాయ సేకరణ లో భాగంగా గుంటూరు పల్లి, గాడి పల్లి,నక్కలపల్లి రైతులు భూమి కోల్పోయిన రైతుల అభిప్రాయాలను స్వీకరించి సలహాలు, సూచనల మేరకు నివేదికలు సమర్పించాలని సంబంధిత తహసీల్దార్ నాగేశ్వర్ రావును ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఇంచార్జ్, డిఆర్వో విజయలక్ష్మి ,ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈఈ జితేందర్ రెడ్డి, ఇరిగేషన్ డి ఈ మధుసూదన్ రెడ్డి,ఏడి సర్వే ల్యాండ్ అధికారి దేవరాజ్ తదితర సంబంధిత అధికారులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వరి కోత పై అవగాహన కలిగి ఉండాలి

**-వరి ధాన్యం కోతలపై వరికోత యంత్రం యజమానులతో కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సమీక్ష**



**తరంగాలు ప్రతినిధి /వరంగల్ :** రైతులకు నష్టం జరగకుండాఉండేందుకు హార్వెస్టర్లు వరి కోత పై అవగాహన కలిగి ఉండాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరికోత యంత్రం యజమానులతో (హార్వెస్టర్ల తో) జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు పండించిన పంట పూర్తిగా వరి నారుమల్లు ఎండిపోయాక మాత్రమే వరి కోతలు చేపట్టాలని హర్వెస్టర్లకు సూచించారు.మండల స్థాయి వ్యవసాయ శాఖ అధికారూలచే మండలాల వారీగా రైతు వేదికలలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించి రైతులు పండించిన వరి పంట కోతకు ఎప్పుడు వస్తాయనే విషయం పై క్షేత్రస్థాయి వ్యవసాయ అధికారులు నిర్ధారించి రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ ను ఆదేశించారు.రైతుకు లాభం వచ్చేలా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో విస్తృత ప్రచారంతో పాటు రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీసీపీ రవీందర్,అదనపు కలెక్టర్ ఇంచార్జీ మరియు డిఆర్వీ విజయలక్ష్మీ,ఆర్టీవో జి.లక్ష్మి, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, డిసి ఎస్ ఓ కిష్టయ్య,డియంవో సురేఖ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# పుట్టినరోజు సందర్భంగా కోమటిపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులకు 'అతిథి' భోజనం

**-విద్యార్థులకు బహుమతులు, స్వీట్లు పంచిన ఉపాధ్యాయులు రుద్రపాటి రాజయ్య**



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:** ఇనుగుర్తి మండలం కోమటిపల్లి ఉన్నత పాఠశాలలో సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేయుచున్న రుద్రపాటి రాజయ్య గారు తన మనుమడు రుద్రపాటి దిహాన్ రాజ్ పుట్టినరోజు 9-11-2024 సందర్భంగా విద్యార్థులందరికీ స్వీట్లు, బిస్కెట్లు, చాక్లెట్స్ పెంచడంతో పాటు అతిథి భోజన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరికీ రుచికరమైన మధ్యాహ్న భోజనం ఏర్పాట్లు చేసారు.ఈ సందర్భంగా ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గోలి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తన మనుమడి పుట్టినరోజు రెండవ శనివారం సెలవురోజు కావడంతో పిల్లలందరికీ ముందుగానే శుక్రవారం నాడు ఇలా విద్యార్థులందరికీ రుచికరమైన భోజన ఏర్పాట్లు చేయడంతో పాటు వారికి వివిధ రకాల మిఠాయిలు,తినుబండారాలు అందించడంఅభినందనీయమని తెలుపుతూ పాఠశాల పక్షాన రుద్రపాటి రాజయ్య సారును ప్రత్యేకంగాఅభినందించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులందరూ రాజయ్య సారుకు ధన్యవాదములు తెలిపి చిరంజీవి దిహాన్ రాజు కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.

# డిసిసి అధ్యక్షుడి కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొన్న పల్లెపాడు మాజీ సర్పంచ్లు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి అధ్యక్షులు అందం సంజీవరెడ్డి కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొన్న పల్లెపాడు గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్లు పోరండ్ల లింగయ్య, సుబ్బురు వెంకటేశం, కుస్మని హరిచంద్ర, మాజీ మండల్ కోఆప్షన్ మెంబర్ ఎండి యూసుఫ్, విద్యా కమిటీ మాజీ చైర్మన్ పోకల రామచంద్రు, తదితరులు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు.

# రేపటినుండి ఇంటింటి కుటుంబ సర్వే



**తరంగాలుప్రతినిధిజఫర్గడ్:** మండల కేంద్రం లోని అన్ని గ్రామాలలో , రేపటి నుండి జరిగే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఫారం లలో ఏవిధంగా నమోదు చేయాలి అని మండలం లోని అందరు సూపర్ వైజర్ లు, ఎన్యుమెరేటర్ లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాధా కిషన్ ,ఎం ఆర్ ఓ , ఎంపిడిఓ , ఎం ఈ ఓ , డిప్యూటీ తహసీల్దార్,పిట్టల మహేందర్ ఇన్స్పక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఎనర్జీ డ్రింక్ పంపిణీ



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా ఇనుగుర్తి మండలం కోమటిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఎనర్జీ డ్రింక్ పంపిణీ కార్యక్రమం జరిగింది.మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లం అజయ్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కొట్టం చామంతి,యకమూర్తి, కోమటిపల్లి గ్రామ సీనియర్ నాయకులు గోసుల యాకయ్య, శ్రీనివాస్, ఉమ్మగాని ఐలయ్య,ఉమ్మ గాని ప్రభాకర్,గుగులోత్ మహేందర్,గోసుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సయ్యద్ కరీముల్లా మృతికి సంతాపం తెలిపిన సామినేని వెంకట కృష్ణ ప్రసాద్.



**తరంగాలు/ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో:**
జగ్గయ్యపేట పట్టణం, పెద్ద రామాలయం వీధిలో నివాసం ఉంటున్న సయ్యద్ కరీముల్లా అనారోగ్య కారణముతో మరణించారు. విషయం తెలుసుకున్న జనసేన యువ నాయకులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ ,సయ్యద్ కరీముల్లా మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## మూసీ పునరుజ్జీవ సంకల్ప పాదయాత్రను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

**-ధన్యవాదాలు తెలిపిన మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి....**





**తరంగాలు / నల్గొండ ఆర్సి:**
మూసీ పునరుజ్జీవ సంకల్ప పాదయాత్రను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి కి నల్గొండ ప్రజల తరుపున రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖమంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. సంగెంలోని మూసీనది ఒడ్డున ఉన్న శివలింగానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ యాత్రను మొదలు పెట్టారు. యాదాద్రి జిల్లా వలిగొండ మండలం సంగెం నుంచి భీమలింగం వరకు సుమారు 2. 5 కి.మీ. మేర పాదయాత్ర సాగింది.మూసీ పునరుజ్జీవ యాత్రలో పాల్గొన్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కొండా సురేఖ,తుమ్మల నాగేశ్వర్ రావు, పొన్నం ప్రభాకర్, మరియు ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# సీ.ఎం పర్యటనతో బి.ఆర్.ఎస్ నేతల ముందస్తు అరెస్టులు




**సంస్థాన్ నారాయణపురం తరంగాలు**
సంస్థాన్ నారాయణపురం మండల బి.ఆర్.ఎస్ నాయకులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా యాదాద్రి పర్యటన లో భాగంగా బి.ఆర్.ఎస్ నాయకులు అడ్డుకుంటారని ముందస్తుగా పోలీసులు అరెస్టు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరు ఎన్ని కుట్రలు చేసిన కేసీఆర్ అడుగుజాడల్లో పోరాటాలను ఆపలేరని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల ఫోరం జేఏసీ అధ్యక్షులు సుర్వి యాదయ్య గౌడ్,తెలంగాణ బిక్షం,ఏర్పుల అంజమ్మ,పానుగోతు పాండు నాయక్,చింతకింది ఉషా, పచ్చిపాల పాపయ్య,మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కు పండ్ల బుట్ట ను అందించి శుభాకాంక్షలు తెలిపిన మల్ రెడ్డి. చిలుక మధు

**రంగారెడ్డి జిల్లా తరంగాలు**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన ను శుక్రవారం నాడు యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి తో కలిసి పండ్ల బుట్టను అందించి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపినట్లు గా గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు.

# చిన్నారి సాన్వి ని ఆశీర్వదించిన





**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు,టెస్కాబ్ చైర్మన్ రవీందర్ రావు**

**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట :**
హన్మకొండ చాయముఖి బాంక్వెట్ హాల్లో జరిగిన వర్ధన్నపేట మండల యూత్ కాంగ్రెస్ నాయకులు పత్రి భాను ప్రసాద్-స్వాతి దంపతుల కుమార్తె సాన్వి నూతన వస్త్ర పుష్పాలంకరణ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ముఖ్య అదితులుగా హాజరై వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరదరాజేశ్వరరావు తో కలిసి చిన్నారి సాన్వి ని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు,పర్వతగిరి మండల అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన





**-వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు**

**తరంగాలు ప్రతినిధి/ వర్ధన్నపేట :**
కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ మనుమరాలు నూతన వస్త్ర పుష్పాలంకరణ కార్యక్రమం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని వారి స్వగృహం లో శుక్రవారం జరిగింది.ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్య అదితిగా హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి లీగల్ సెల్ వైస్ ప్రెసిడెంట్ నిమ్మాని శేఖర్ రావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అప్పిడి రాజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి కమ్మగొని ప్రభాకర్ గౌడ్, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, ఎండి చోటే, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నికరంగా ప్రజల పక్షాన పోరాడేది కంమ్యూనిస్టులే






**-సీపీఎం జిల్లా కార్యదర్శి యం. డి జహంగీర్**
**-ఉస్తాహ పూరితంగా జరిగిన సిపిఎం మండల మహాసభ**

**రామన్నపేట తరంగాలు**
నికరంగా ప్రజల పక్షాన పోరాడే కమ్యూనిస్టులే అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ తెలిపారు. రామన్నపేటలో స్థానిక ఎస్ఎల్ఎన్ఎస్ మినీ ఫంక్షన్ హాల్ లో సిపిఎం ఎనిమిదవ మండల మహాసభ ఘనంగా జరిగింది. మహాసభల ప్రారంభ సూచికంగా పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మేక అశోక్ రెడ్డి పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అమరవీరులు సీతారాం ఏచూరి, పిట్టల శ్రీనివాస్ కు పూలమాలవేసి జోహార్లు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో నిస్వార్ధంగా, నిజాయితీగా ప్రజల పక్షాన పోరాడుతూ నిరంతర ఉద్యమాలు నిర్వహిస్తున్న పార్టీ సీపీఎం అని అన్నారు. కమ్యూనిస్టులు చట్ట సభల్లో ఉన్నప్పుడు ప్రజల గొంతుకై నిలిచే వారిని పెట్టుబడి దారులు పార్లమెంటరీ వ్యవస్థలోకి వచ్చాక డబ్బులు ఉన్నవారు, మాత్రమే చట్ట సభల్లోకి వెలుతున్నారు.పేదల గొంతు వినిపించేవారు. కరువయ్యారన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజల పట్ల చిత్తశుద్ధిగా వివరించడం లేదని, మతం పేరుతో వైశాల్యాలు సృష్టిస్తూ రాజ్యాంగాన్ని మార్చే, కుట్ర చేస్తుందని అన్నారు. దేశ సంపదను దోచుకుంటున్న శత కోటీశ్వరులకు లక్షల కోట్లు రాయితీ లిస్తుందన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెంచి పేదలపై పెను భారం మోపుపుతున్నారు. రైతు,కార్మిక వ్యతిరేక చట్టాలు తెస్తూ కారోరేట్లకు ఊడిగం చేస్తుందన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన, కాంగ్రెస్ సర్కారు ఆరు గ్యారంటీల అమలు చేయక కాలయాపన, చేస్తూండన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పంపిణీలో రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన, పేదలందరికి అందివ్వాలనీ అన్నారు.రామన్నపేటలో కాలుష్య ఆదాని సిమెంట్ పరిశ్రమకు వ్యతిరేకంగా, ఉద్యమపించాలని పిలుపునిచ్చారు. రామన్నపేట మండల వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై, సీపీఎం సంఘటిత ఉద్యమాలు నిర్వహిస్తుందని, అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, కల్లూరి మల్లేశం,జిల్లా కమిటీ సభ్యులు జల్లెల పెంటయ్య,వనం ఉపేందర్,ఎస్,ఎఫ్,ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మెడబోయిన మమత, మండల కార్యదర్శివర్గ సభ్యులు కూరేళ్ళ నర్సింహా చారి,బలగూరి అంజయ్య,బోయిని ఆనంద్,మీర్ ఖాజా అలీ, మండల కమిటీ సభ్యులు జంపాల అండాలు, మామిడి వెంకట్ రెడ్డి,కందుల హనుమంతు,కల్లూరి నగేష్, గన్నేబోయిన విజయభాస్కర్,బావాండ్లపల్లి బాలరాజు, నాగటి ఉపేందర్,వేముల సైదులు, రషీద్, గణేష్, గొరిగే సోములు,గంటపాక శివ కుమార్,గోగు మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి పేరును యాదగిరిగుట్ట మార్పు చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి





**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.శుక్రవారం రోజు శ్రీలక్ష్మినర్సింహ్మా స్వామిని దర్శించుకున్న సందర్భంగా వారు యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అధికారులకు స్పష్టం చేసారు. టెంపుల్ బోర్డు ఏర్పాటు చేసేందుకు కావాల్సిన చర్యలు చేపట్టాలన్న ముఖ్యమంత్రి.టీటీడీ తరహాలో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డు ఉండేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. టీటీడీ స్థాయిలో బోర్డుకు ప్రాధాన్యత ఉండేలా పూర్తి అధ్యయనంతో యాదగిరిగుట్ట టెంపుల్ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. గోసంరక్షణకు గోశాలలో ఒక ప్రత్యేక పాలసీని తీసుకురావాలని అధికారులకు సూచించిన ముఖ్యమంత్రి. గోసంరక్షణకు అవసరమైతే టెక్నాలజీని ఉపయోగించుకోవాలన్న ముఖ్యమంత్రి. గతంలో కొండపై నిద్ర చేసేందుకు భక్తులకు అవకాశం ఉండేదని గుర్తుచేసిన ముఖ్యమంత్రి . కొండపైన నిద్రచేయడానికి భక్తులు మొక్కులు తీర్చుకునేందుకు వీలుగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి.విమాన గోపురానికి బంగారు తాపడం పనులను వేగవంతం చేయాలన్నారు .బంగారు తాపడం పనులు బ్రహ్మోత్సవాలు నాటికి పూర్తి చేయాలన్నారు. దేవాలయం అభివృద్ధికి సంబంధించి పెండింగ్ లో ఉన్న భూసేకరణను పూర్తి చేయాలన్న ముఖ్యమంత్రి.అందుకు అవసరమైన నిధులను మంజూరు చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి. దేవాలయానికి సంబంధించి పెండింగ్ పనులు పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేశారు. మరో వారంరోజుల్లో పూర్తి వివరాలు, ప్రపోజల్స్ తో రావాలని అదేశించిన ముఖ్యమంత్రి. దేవాలయానికి సంబంధించి అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్న ముఖ్యమంత్రి. పెండింగ్ పనులు, ఇతర అంశాలపై పూర్తిస్థాయి రిపోర్ట్ అందించాలని తేల్చి చెప్పిన సీఎం. ఇకనుంచి యాదాద్రి బదులుగా అన్ని రికార్డుల్లో యాదగిరిగుట్టగా వ్యవహారికంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించిన తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి.

# ఎవరు నకిలీ జర్నలిస్టులో...?

**-ప్రెస్‌క్లబ్బుల పెద్ద సార్లు చెబుతారా....?**

**తరంగాలు ప్రతినిధి/వరంగల్:**
నీతిని వీడకుండా..నిజాన్ని కప్పిపుచ్చకుండా నిజాలు చెప్పేవారంతా నిఖార్సయిన జర్నలిస్టులే. ప్రజా సమస్యలే అజెండాగా వార్తలు రాసేవారంతా నిజమైన విలేకర్లే. నిజానికి రంగులు హంగులు అక్కర్లేదు..నిజాన్ని చిత్తు కాగితం మీద రాసినా పాఠకుల ఆదరణ ఉంటుంది.ఈ విషయం అనేక సందర్భాల్లో నిరూపితమైంది.అంటే జర్నలిజానికి రంగులు, హంగులు, వివక్షతలు ఉండవు.ప్రజలకోసం పనిచేసేవారంతా పాత్రికేయుల్కైనప్పుడు చిన్నా,పెద్ద అనే తారతమ్యం ఉండదు.ఇదంతా ఎందుకు చెప్పాల్సి వస్తోందంటే ఇటీవల కొందరు అవగాహనలేనివారు నకిలీ జర్నలిస్టుల మీద చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు తెగ ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ సందర్భంలో నిజమైన జర్నలిస్టులంటే ఎవరు? నకిలీ జర్నలిస్టులంటే ఎవరు? అనే ప్రశ్నకు సమాధానం తెలుసుకోవాల్సిందే.కార్పోరేట్ మీడియా,ప్రజా మీడియా,డిజిటల్ మీడియా ఏద్కైనా కావొచ్చు ఆ సంస్థలో పనిచేసేవారంతా నిజమైన విలేకర్లే. ఆ సంస్థలు ఇచ్చే ఐడికార్డులు కల్గిన వారంతా ఏ వార్తన్కైనా కవర్ చేయవచ్చు..అనుమతి ఉన్న ఏ సమావేశాలకైనా హాజరుకావచ్చు.ఇక ఓ వ్యక్తి తను పని చేయకుండా ఏదో ఒక మీడియా సంస్థ ఐడీ కార్డును తనే స్వయంగా ముద్రించుకుని సమాజంలో విలేకర్లమంటూ తిరిగితే వారు తప్పక నకిలీ విలేకర్లే.అంటే తను పనిచేయకుండానే ఆ సంస్థ ఐడీ కార్డు తనే ముద్రించుకుని ఆ సంస్థ విలేకరిని అంటూ సమాజంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిని నకిలీ విలేకరి అంటారు. ఇక్కడ అతి ముఖ్యమైన విషయాన్ని అంతా అర్థం చేసుకోవాల్సి ఉన్నది.దేశంలో ఎంత పెద్ద మీడియా సంస్థ ఐడీ కార్డు కల్గి ఉండి ఆ సంస్థలో అతిపెద్ద హెూదాలో పనిచేసే జర్నలిస్టు అయినా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే శిక్షార్హుడే.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడటానికి చిన్న,పెద్ద మీడియాలని తేడా ఉండదు.ప్రతి వ్యవస్థలో లోపాలున్నట్లు చిన్న,పెద్ద మీడియాల్లో కూడా లోటుపాట్లుంటాయి. చిన్న మీడియాల్లో పని చేసే వారంతా చెడ్డవారు కాదు..పెద్ద మీడియాల్లో పని చేసే వారంతా మంచి వారు కాదు.మంచీ చెడులనేటివి అన్ని సంస్థల్లో ఉంటాయి.అక్రిడేషన్ కార్డు ఉన్న జర్నలిస్టు బ్లాక్ మెయిలింగుకు పాల్పడితే చట్ట ప్రకారం అది నేరమే.అక్రిడేషన్ ఉన్నంతమాత్రనా తప్పు ఒప్పు అయిపోదు.నేరం ఎవరు చేసినా చట్ట ప్రకారం చర్యలు ఉంటాయి.ఇక నకిలీ విలేకరి అనే విషయం ప్రస్థావనను కొందరు పదేపదే తీసుకరావడం వెనక పెద్ద కుట్రే దాగి ఉన్నది.ఇన్నాళ్ళూ కొన్ని జర్నలిస్టు వర్గాలు,మీడియా ప్రతినిధులు సిండికేట్‌గా ఏర్పడి తాము రాసిందే జర్నలిజం..తాము చెప్పిందే వేదం అనే ధోరణితో మొత్తం వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకుని రాజ్యమేలారు. ఇప్పుడు దేశ,రాష్ట్ర జనాభా పెరిగింది.సమస్యలు పెరిగాయి.పత్రికలు, మీడియా సంస్థలు పెరిగాయి...జర్నలిస్టులు పెరిగారు.ఇక్కడే అసలు సమస్య మొదలయింది. ఇన్నాళ్ళూ సిండికేట్ పాత్రికేయ రాజ్యాన్ని ఏకఛత్రాధిపత్యంగా చెలాయించిన వారి పలుకుబడి,పరపతి,ఆర్థిక వనరులకు గండిపడుతుందని, పోటీ ఏర్పడిందని,ఇక ఏం చేయాలో పాలుపోక మేమే అసలు జర్నలిస్టులం..మిగతా వారు నకిలీ విలేకర్లు అంటూ వివిధ సంస్థల్లో అధికారికంగా జర్నలిస్టులుగా ఉన్న వారి మీద కూడా విషపు ప్రచారాన్ని మొదలు పెట్టారు. వివిధ మీడియాల ఐడెంటిటీ కార్డులు అధికారికంగా ఉన్న వారు నకిలీ విలేకర్లు ఎట్లయితరో ప్రెస్‌క్లబ్బుల పెద్ద సార్లు..కొన్ని జర్నలిస్టు సంఘాల సూడో మేధావులు సమాధానం చెప్పాలి. ఇక వార్తల్లో మంచీ చెడుల సంగతి మాట్లాడాల్సి వస్తే పెద్ద పత్రికల్లో వచ్చేవన్నీ మంచి వార్తలని,చిన్న పత్రికల్లో వచ్చే వార్తలన్నీ నాసిరకమని ప్రచారం చేసే వారిది అవివేకమే.ఎందుకంటే ప్రజా సమస్యలే అజెండాగా వార్తలను ప్రచురితం చేసేవన్నీ ప్రజా మీడియాలే.ఇక రాజకీయ పార్టీల ప్రయోజనాల కోసం ఏర్పడిన మీడియాల్నీ పార్టీ మీడియాలే.మరి ప్రస్తుతం ఉన్న పెద్ద మీడియాల్లో నూటికి తొంభ్కైశాతం పార్టీ మీడియాలే.పార్టీ మీడియాల్లో ఆయా పార్టీల ప్రయోజనమే ప్రథమ ప్రాధాన్యంగా ఉంటుంది.మరి ఈ విషయాన్ని మరచి మేమే పెద్ద జర్నలిస్టులం..ప్రెస్‌క్లబ్బుల పెద్ద సార్లం అంటూ జబ్బలు చరుచుకుని విర్రవీగేవారికి ఒక్కసారి తాము ఏ మీడియాల్లో పనిచేస్తున్నామో..ఎవరి కోసం పనిచేస్తున్నామో ఆత్మ పరిశీలన చేసుకోవాలి.అప్పుడే చిన్న,పెద్ద అంటే ఏంటో అర్థమవుతుంది.అందుకే మరోమారు చెప్పేదేంటంటే కార్పోరేట్ మీడియాలు,పార్టీ మీడియాల్లో పని చేసే వారు ఆకాశం నుంచి ఏం ఊడిపడలేదు.వారు కూడా సామాన్య పాత్రికేయులే. ఈ విషయాన్ని మరచి మేం అహా..ఒహెూ..అంటూ మిడిమిడి జ్ఞానంతో అహంకారంతో విర్రవీగితే కాలగర్భంలో కల్సిపోక తప్పదు.ఇప్పటికే ప్రెస్‌క్లబ్బులో కొందరి అహంకార వైఖరితో పోటీ ప్రెస్‌క్లబ్బులు ఏర్పడుతున్నాయి. మితిమీరిన నియంతృత్వంతో వ్యవహరించే జర్నలిస్టు సంఘాల సభ్యత్వాలు కనుమరుగవుతున్నాయి.ఇప్పుడు పోటీ జర్నలిస్టు సంఘాలు ఎన్నో ఏర్పడుతున్నాయి.ఏక ఛత్రాధిపత్యానికి కాలం చెల్లింది.ఇక ఈ పరిస్థితుల్లో చేసేది ఏమీ లేక నకిలీ జర్నలిస్టులని ఒక విష ప్రచారాన్ని సాటి పాత్రికేయుల మీదే చేస్తూ .. నకిలీ విలేకర్ల మీద చర్యలు తీసుకోవాలంటూ పోలీసు స్టేషన్ల మెట్లు ఎక్కి ఫిర్యాదులు చేయడం చూస్తే వారి పరిస్థితి ఎంతగా దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. ప్రజా సమస్యలను మరచి పైరవీలు, సిండికేట్లు, దసరా మామూళ్ల కోసం సారా దుకాణాలకు లిస్టులు పంపించడాలు వంటి చేయగూడని పనులు చేసుకుంటూ మేం పెద్ద జర్నలిస్టులం..మిగతా వారంతా నకిలీ జర్నలిస్టులని ఊరూర తప్పుడు ప్రచారం చేపట్టేవారు ఎంతటివారైనా నీతిమాలినవారే.అలాంటి వారికి బరాబర్ కలంతో గుణపాఠం చెబుతాం.


మానసాని కృష్ణా రెడ్డి
సెల్ నెం.9618616110



## వీధి దీపాలు బిగిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది

**-సమగ్ర కుటుంబ సర్వేలో వివరాలు సేకరిస్తున్న సిబ్బంది**

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో శుక్రవారం రోజు గ్రామంలో పంచాయతీ కార్యదర్శి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా పూర్తి వివరాలు సేకరణకు గాను కుటుంబాల జాబితాను సిద్ధం చేయడానికి సమాచారం సేకరిస్తున్న సిబ్బందిని పర్యవేక్షణలో భాగంగా తనిఖీ చేసిన కార్యదర్శి మేడి స్వామి. అనంతరం గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామంలో వీధి దీపాలు బీగిస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మేడి స్వామి, సిబ్బంది కోల మచ్చగిరి, దేవరాజు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## గుండె పోటుతో మరణించిన నమిలే మాధవి మృతదేహానికి నివాళులు

**-అర్పించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం చిన్న కందుకూర్ గ్రామంలో నమిలే పుల్లయ్య భార్య నమిలే మాధవి శుక్రవారం రోజు గుండెపోటుతో మరణించారు. వారి భౌతికాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి. వారితోపాటు యాదగిరిగుట్ట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీద రవీందర్ గౌడ్, చిన్న కందుకూరు బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కట్ట మల్లేష్ గౌడ్, మాజీ ఎంపీటీసీ ఎర్ర పోచయ్య, బీఆర్ఎస్ గ్రామశాఖ యూత్ అధ్యక్షులు ఎర్ర రమేష్, మాజీ వార్డు సభ్యులు పద్మ, నవీన్, కాటం భాస్కర్, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## బీఆర్ఎస్వి నాయకుల అక్రమ అరెస్టు కండిస్తున్నాం

**-బీయారెస్వి జిల్లా కో ఆర్డినేటర్ దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి**





**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం శుక్రవారం రోజు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి యాదాద్రి జిల్లా పర్యటన సందర్భంగా తెల్లవారు జామున నుండి జిల్లా వ్యాప్తంగా బీయారెస్వి నేతలను ముందస్తు అరెస్ట్ చేయడం అప్రజాస్వామికం అని బీయారెస్వి జిల్లా కో ఆర్డినేటర్ దేవరపల్లి ప్రవీణ్ రెడ్డి అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన 6 గారంటీలు అమలు చేయడం చేత కాక ప్రతిపక్ష నాయకులను పోలీస్ ల చేత అణచివేయాలి అని చూస్తున్నాడని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక జిల్లాకు చేసింది శూన్యం అని కనీసం మంజూరు అయినా మెడికల్ కాలేజీని కూడా మొదలు పెట్టలేక పోవడాన్ని రైతులకు రైతు బంధు వేయకుండా మూసి ప్రక్షాళన అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాడని విమర్శయించారు. అందులో భాగంగానే శుక్రవారం రోజు ఉదయం ఖప్రయిపల్లి గ్రామంలో దేవరపల్లి ప్రవీణ్ రెడ్డిని అరెస్టు చేశారు. అదేవిధంగా యువజన విభాగం మండల అధ్యక్షులు ప్రతి కంఠం శంతన్ రాజు,బీఅరెస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజులని అరెస్టు చేయడం జరిగింది. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన బి ఆర్ ఎస్ పార్టీ



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ఇటీవలమూసిలో పడి చనిపోయిన చిన్నారుల కుటుంబాలను వలిగొండ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ కుటుంబాలను పరామర్శించి ఆ కుటుంబాలకు 40,000/వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వలిగొండ మండల మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్ సింగిల్ విండో చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి,రైతు సమన్వయసమితి మాజీ కోఆర్డినేటర్ పడమటి మమత నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి,మాజీ ఎంపీటీసీ ఎడ్ల నిరంజన్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు అప్రోచ్, కళ్లెంమారయ్య,కొండూరు వెంకటేశం,పోలేపాక సత్యనారాయణ, ఎదురుగట్ల రాములు, బలుగురి నరేష్ రెడ్డి,మోతి వెంకటేశం మోతే మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.






## కియారా అద్వానీ హొయలు

తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని భామ కియారా అద్వానీ. ఈ భామ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రాల్లో ఒకటి గ్లోబల్ స్టార్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో పోషిస్తున్న గేమ్‌ఛేంజర్. శంకర్ దర్శకత్వం వహిస్తున్నాడు. నవంబర్ 9న లక్నోలో గేమ్ ఛేంజర్ టీజర్ గ్రాండ్‌గా లాంచ్ చేయబోతున్న విషయం తెలిసిందే. నవంబర్ 9న మూడు రాష్ట్రాలు 11 థియేటర్లలో సాయంత్రం 4:30 గంటల నుంచి సెలబ్రేషన్స్ ఉండబోతున్నాయని తెలియజేశారు. మరోసారి టీజర్ డేట్ గుర్తు చేస్తూ కియారా అద్వానీ లుక్ విడుదల చేశారు మేకర్స్. నీలం రంగు కాస్ట్యూమ్స్‌లో హొయలుపోతూ అందాలు ఆరబోస్తున్న లుక్ నెట్టింట హల్‌చల్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఈ చిత్రంలో రాజోలు సుందరి అంజలి మరో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, కోలీవుడ్ యాక్టర్లు ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు తెరకెక్కిస్తుండగా.. కార్తీక్ సుబ్బరాజు కథనందిస్తుండగా.. సాయిమాధవ్ బుర్రా డైలాగ్స్ సమకూరుస్తున్నారు. ఈ మూవీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.




## ప్రేక్షకుల ముందుకు ఇడ్లికడైతో ధనుష్

### -ఫస్ట్‌లుక్ రిలీజ్

ఈ ఏడాది రాయన్‌తో హీరో కమ్ డైరెక్టర్‌గా సూపర్ హిట్‌ను ఖాతాలో వేసుకున్న కోలీవుడ్ స్టార్ యాక్టర్ ధనుష్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడు. కాంపౌండ్ నుంచి వస్తోన్న మరో చిత్రం ఇడ్లికడై. ఈ చిత్రం షూటింగ్‌ను సైలెంట్‌గా మొదలు పెట్టి ఇప్పటికే అభిమానులకు సర్‌ప్రైజ్ చేశాడు ధనుష్. 4గా వస్తోన్న ఈ చిత్రంలో నిత్యమీనన్ హీరోయిన్‌గా నటిస్తుంది. తాజాగా సినిమా విడుదల తేదీ ప్రకటిస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు. ఈ మూవీని 2025 ఏప్రిల్ 10న విడుదల చేయనున్నారు. తాటాకుల పైకప్పుతో ఉన్న చిన్న రూం వైపు నడుచుకుంటూ వెళ్తున్న లుక్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. ఇంతకీ ఈ సారి ఎలాంటి స్టోరీతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడనేది ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ మూవీలో అరుణ్ విజయ్, సత్యరాజ్, అశోక్ సెల్వన్, రాజ్‌కిరణ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఆకాశ్ (డెబ్యూ) నిర్మిస్తోన్న ఈ చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తిరు సినిమా తర్వాత ధనుష్, నిత్యమీనన్ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి.

## ఐటెమ్ సాంగ్‌లో శ్రీలీల

### పుష్ప.2 ఇక రచ్చరచ్చే



తెలుగు ప్రజలతోపాటు పాన్ ఇండియా మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమాల్లో ఒకటి పుష్ప 2 ది రూల్. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాంచైజీ మూవీలో టాలీవుడ్ స్టార్ యాక్టర్ అల్లు అర్జున్ టైటిల్ రోల్‌లో నటిస్తుండగా.. కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. మలయాళ స్టార్ హీరో ఫహద్ ఫాసిల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని 2024 డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారని తెలిసిందే. విడుదల తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో స్పెషల్ సాంగ్‌కు సంబంధించిన వార్త ఒకటి బయటకు వచ్చింది. ఈ పాటలో ముందు శ్రద్ధాకపూర్‌ను అనుకోగా వర్కవుట్ కాకపోవడంతో శ్రీలీలను తీసుకున్నారని తెలిసిందే. తాజాగా శ్రీలీల సాంగ్ షూట్‌లో జాయిన్ అయిందట. రిలీజ్ డేట్‌ను దృష్టిలో పెట్టుకుని జెట్ స్పీడులో సాంగ్ చిత్రీకరిస్తున్నారని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఈ పాట కోసం వారం రోజుల తీసుకోబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. గుంటూరు కారం తర్వాత చేస్తున్న రెండో పెద్ద సినిమా కావడం శ్రీలీలకు బాగా కలిసొస్తుందని అభిప్రాయపడుతున్నారు ట్రేడ్ పండితులు. ఫస్ట్ పార్టుకు అదిరిపోయే బ్యాక్ గ్రౌండ్ స్కోర్, ఆల్బమ్ అందించిన రాక్‌స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ సీక్వెల్‌కు కూడా పనిచేస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



## పుష్ప 2' ప్రమోషన్స్. ఇండియా వైడ్‌గా భారీ ఈవెంట్‌లు ప్లాన్ చేస్తున్న మేకర్స్

మరో 27 రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా పుష్ప 2 సందడి మొదలు కానున్న విషయం తెలిసిందే. 3 ఏండ్లుగా తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్ట్ ఎట్టకేలకు డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందకు వస్తుంది. అయితే ఈ సినిమా విడుదల తేదీ దగ్గరపడటంతో మేకర్స్ భారీ ప్రమోషనల్ ఈవెంట్‌లను ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే వరల్డ్ వైడ్‌గా పుష్ప ఫీవర్ స్టార్ట్ అయిన విషయం తెలిసిందే. ఓవర్సీస్‌లో పుష్ప బుకింగ్స్ స్టార్ట్ అవ్వగా.. హాట్ కేకుల్లా అమ్ముడవుతున్నాయి. అయితే పాన్ ఇండియా వైడ్‌గా తెగ హైప్ ఉన్న ఈ సినిమాకు సంబంధించి ప్రమోషనల్ ఈవెంట్‌లను భారీగా ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తుంది.ప్రమోషనల్ ఈవెంట్‌లో భాగంగా ఇండియాలోని ఆరు పెద్ద నగరాలను మేకర్స్ సెలక్ట్ చేసినట్లు తెలుస్తుంది. ఇందులో హైదరాబాద్‌తో పాటు, పాట్నా, ముంబై, కొచ్చి, చెన్నై, బెంగళూరులో పుష్ప ప్రీ రిలీజ్ జరుపబోతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై మైత్రి మూవీ మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అల్లు అర్జున్, రష్మికా మందన్నా జంటగా వస్తున్న ఈ చిత్రంలో రావు రమేష్, అజయ్, డాలీ ధనుంజయ, ఫహాద్ ఫజిల్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలో నటిస్తుండగా.. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు..



## ఓటీటీలో దేవర సందడి.. ఎన్ని భాషల్లో స్ట్రీమింగ్ అవుతుందంటే..

టైటిల్ రోల్‌లో నటించిన చిత్రం దేవర .కొరటాల శివ దర్శకత్వం వహించిన ఈ మూవీ రెండు పార్టులుగా తెరకెక్కుతుండగా.. దేవర పార్టు 1 సెప్టెంబర్ 27న థియేటర్లలో ప్రపంచవ్యాప్తంగాగ్రాండ్‌గా విడుదలై సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. ఈ చిత్రాన్ని థియేటర్లలో మిస్సయిన వారి కోసం ఓటీటీ స్ట్రీమింగ్ అప్‌డేట్ వచ్చేసింది.ముందుగా వచ్చిన వార్తల ప్రకారం నేడు (నవంబర్ 8న) దేవర ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చేసింది. పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లో తెలుగు, తమిళం, మలయాళం కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ అవుతోంది. హిందీ భాషలో కూడా త్వరలో అందుబాటులోకి రానున్నట్టు సమాచారం. థియేటర్లలో దుమ్ము దులిపేసిన దేవర మరి ఓటీటీలో ఎలాంటి స్పందన రాబట్టుకుంటునేది సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఇంకేంటి మరి దేవర మేనియా చూసి ఎంజాయ్ చేయండి మరి. ఈ మూవీలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ సైఫ్ అలీఖాన్ భైర పాత్రలో నటించగా.. ప్రకాశ్ రాజ్, మలయాళ యాక్టర్ షైన్ టామ్ ఛాకో, శ్రీకాంత్, మురళీ శర్మ, హిమజ ఇతర కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రాన్ని ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొనరాజు హరికృష్ణ, కల్యాణ్ రామ్ సంయుక్తంగా నిర్మించారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**